# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ శనివారం 14 జూన్ 2025

సంపుటి: 15, సంచిక: 70, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## టీటీడీలో సంస్కరణలు
# భవిష్యత్ ప్రణాళికలు



టీటీడీ ఆస్తులు, భూముల పరిరక్షణకు డిప్యూటీ ఈవో

తిరుమలలో యాంటీ డ్రోన్ వ్యవస్థ

కార్లు, బస్సుల కోసం అత్యాధునిక స్కానర్లు

టీటీడీ ఈవో శ్యామలరావు

2



2లో..

# 16న విచారణకు రండి

కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు

## విమానం ఎక్కేందుకు టికెట్ కావాలి
## దిగేందుకు...
# అదృష్టం ఉండాలి

**విమాన ప్రమాదంలో మెడికల్ కళాశాల విద్యార్థుల మృతుల సంఖ్య 28కి చేరింది**



నేను విమానం నుండి దూకలేదు

సీటు విరిగి ఎగిరి పడడంతో బతికి పోయాను

విమానం కింద పడగానే చని పోయానని అనుకున్నా

ఎలా బతికానో ఆశ్చర్యంగా ఉంది..

అంతా క్షణాల్లో జరిగిపోయింది

భారత సంతతికి చెందిన బ్రిటిష్ పౌరుడు రమేశ్ విశ్వాస్ వెల్లడి

ఆసుపత్రిలో రమేశ్‌ను పరామర్శించిన ప్రధాని మోదీ

**అహ్మదాబాద్ జూన్13 (నిఘా న్యూస్)**

అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం యావద్దేశాన్ని విషాదంలో ముంచెత్తింది. టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలపై ఏఐ-171 విమానం కుప్పకూలడంతో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. జరిగిందేమిటో తెలుసుకునే లోపు అందరి ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి. అయితే ఒక్కరు మాత్రం ఈ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయపడి మృత్యుంజయుడుగా నిలిచారు. ఆ భయానక అనుభవాన్ని మీడియాతో పంచుకున్నారు. విమానం కూలిపోయిన భయానక క్షణాలను తలుచుకుని భారత సంతతికి చెందిన 40 ఏళ్ల బ్రిటిష్ పౌరుడు రమేష్ విశ్వాస్ కుమార్ చిగురుటాకులా వణికిపోయారు. ప్రస్తుతం ఆసుపత్రులో ఆయన చికిత్స పొందుతున్నారు. అకస్మాత్తుగా భవంతిలోకి విమానం దూసుకుపోయి పేలిపోయిందని, సెకండ్లలోనే అంతా జరిగిపోయిందని తెలిపారు. తన సీటు సమీపంలో భారీ డ్యామేజ్ జరిగిందని అన్నారు. సీటు ఊడిపోవడంతో పక్కకు పడడంతో తాను బతికానని అన్నారు. అనూహ్య రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు విశ్వాస్ కుమార్ రమేశ్. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన.. ప్రమాద క్షణాలను గుర్తుచేసుకున్నారు. విమానం కూలగానే తాను కూర్చున్న సీటు- ఊడి పడిరదని, అందువల్లే తాను బతికి బయటపడ్డానన్నారు. నేను విమానం నుంచి దూకలేదు. టేకాఫ్ అయిన కాసేపటికే విమానం ముక్కల్కెంది. నా సీటు విరిగిపోవడం తో దూరంగా ఎగిరిపడ్డా. అందుకే విమానంలో చెలరేగిన మంటలు నాకు అంటుకోలేదని విశ్వాస్ కుమార్ చికిత్స సమయంలో వైద్యులకు తెలిపారు. ఈ ..మిగతా 2లో



## ప్రమాదస్థలాన్ని
# పరిశీలించిన మోడీ

విమానాశ్రయంలో అధికారులతో సమీక్ష

ప్రధాని వెంట సీఎం భూపేంద్ర పటేల్, రామ్మోహన్ నాయుడు

ఆసుపత్రిలో క్షతగాత్రులకు పరామర్శ

**అహ్మదాబాద్ జూన్ 13 (నిఘా న్యూస్)**

అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం గురువారం ఘోర ప్రమాదానికి గురైన ప్రాంతాన్ని ప్రధాని మోడీ పరిశీలించారు. ప్రమాద ఘటనలో మొత్తం 265 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం అహ్మదాబాద్ చేరుకున్నారు. ఘటనా స్థలానికి వెళ్లి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ప్రమాద వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రమాదస్థలిలో కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు, గుజరాత్ సిఎం భూపేందర్ పటేల్ కూడా ఉన్నారు. అక్క వీరంతా కలియతిరిగి ..మిగతా 2లో



## కొమ్మినేనికి బెయిల్
# చంద్రబాబుకు చెంపపెట్టు: జగన్

**అమరావతి జూన్ 13 (నిఘా న్యూస్)**

నిరంకుశంగా, అప్రజాస్వామికంగా, అరాచకంగా వ్యవహరిస్తున్న ఎపి సిఎం చంద్రబాబు నాయుడుకు సుప్రీం కోర్టు గట్టిగా బుద్ధి చెప్పిందని వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టు కెఎస్ఆర్ ను వెంటనే విడుదల చేయాలన్న సుప్రీంకోర్టు ..మిగతా 2లో



## పక్క రాష్ట్ర విద్యార్థులను చూపించి...
# నిధులు మింగేసిన వైసీపీ

తల్లికి వందనం జమ చేసిన మంత్రి లోకేష్

ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే కేసులు తప్పవు

వైసీపీ నేతలకు మంత్రి లోకేశ్ హెచ్చరిక

**అమరావతి జూన్ 13 (నిఘా న్యూస్)**

తల్లికి వందనం అర్హులు ఎంతమంది ఉంటే అంత మందికీ లబ్ది చేకూర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ..మిగతా 2లో



## విశాఖ 'యోగా డే'కి...
# 40 దేశాల ప్రతినిధులు

గిన్నిస్ వరల్డ్ రికార్డే లక్ష్యంగా యోగా డే

హాజరు కానున్న ఐదు లక్షల మంది ప్రజలు

ఈ నెల 21న విశాఖలో యోగా సంగమం

కేంద్ర ఆయుష్‌శాఖ మంత్రి ప్రతాప్‌రావ్ జాదవ్

**విశాఖపట్నం జూన్ 13 (నిఘా న్యూస్)**

విశాఖలోని ఆర్‌కే బీచ్‌లో ఈ నెల 21న ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో 'యోగా సంగమం' పేరుతో జరిగే అంతర్జాతీయ యోగా కార్యక్రమంలో 5 లక్షల మంది ప్రజలు, 40 దేశాల ప్రతినిధులు పాల్గొంటారని కేంద్ర ఆయుష్‌శాఖ మంత్రి ప్రతాప్‌రావ్ జాదవ్ తెలిపారు. ఆయన తన శాఖ ఉన్నతాధికారులు, అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణ ప్రత్యేక అధికారి పీఎన్ రంజిత్ కుమార్‌లతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు ఈ సారి విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణ కోసం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారని కేంద్రమంత్రి తెలిపారు. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర ప్రచారం మొదలు పెట్టిందని, 10 లక్షల మంది యోగాభ్యాసకుల సమూహాన్ని తయారు ..మిగతా 2లో

## కుటుంబంపై అవగాహన పెరిగేలా...
# పాఠశాలల్లో బోధన

ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభం

పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యం

విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పించేలా మార్పులు

ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్



2

## తెలంగాణ కురుమ సంఘంలో...
# కోట్ల రూపాయల కుంభకోణం



2

రాష్ట్రంలో 30 లక్షలు ఉన్న కురుమ జనాభాను ఆరు లక్షలుగా చూపించారు

మన్సురాబాద్ ఆస్తులను శ్లోక పాఠశాలకు అద్దెకు..

కోకాపేటలోని పది ఎకరాలలో ఐదు ఎకరాలను యాదవులకు అప్పగించారు

కురుమల ఆత్మగౌరవ భవనాన్ని నారాయణ స్కూల్‌కు అగ్రిమెంట్

తెలంగాణ కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కోశికే శ్రీనివాసరావు



## ప్రభుత్వ స్థలం కాపాడేందుకు...
# హెడ్ కానిస్టేబుల్ పోరాటం

**హైదరాబాద్ జూన్ 13 (నిఘా న్యూస్)**

పీర్జాదిగూడలోని సర్వే నంబర్ 62/1 ప్రభుత్వ స్థలం పరిరక్షణకు ఓ పోలీసు హెడ్ కానిస్టేబుల్ అనేక సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నారు. ఇది ముమ్మాటికి ప్రభుత్వ స్థలమేనని ప్రకటించిన ఎమ్మార్వో హెచ్చరిక బోర్డులను సైతం పెట్టిస్తానని భరోసా ఇచ్చారు. అయితే కబ్జాదారులు సుమారు ..మిగతా 2లో

## ఉగ్రవాదులతో
# చర్చలకు సిద్ధమైన కేంద్రం

నక్సలైట్లతో చర్చలకు ముందుకు రావడం లేదు

ఇంజనీర్ల పేర్లు చెప్పి కేసీఆర్ తప్పించుకోవడం దారుణం

బీఆర్ఎస్ చేసిన తప్పులను కాంగ్రెస్ చేయొద్దు

కాంగ్రెస్ ప్రభుత్వానికి కూనంనేని సలహా



**సిద్దిపేట జూన్13 (నిఘా న్యూస్)**

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంపన్నమైన తెలంగాణ రాష్ట్రాన్ని కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టి ..మిగతా 2లో

# ఇరాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు

అణు ముప్పు నివారణకేనని ఇజ్రాయెల్ వాదన

అణు, సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు

రివల్యూషనరీ గార్డ్స్ ఇద్దరు అణు శాస్త్రవేత్తల మృతి

ఇరాన్ అణు కార్యక్రమం శాంతియుతమేనని వాదన



2

## విమానం ఎక్కేందుకు టికెట్ కావాలి...
# దిగేందుకు అదృష్టం ఉండాలి

మొదటి పేజీ తరువాయి...

ప్రమాదంలో ఆయన శరీరంపై పలుచోట్ల గాయాలు అయ్యాయి. వాటినుంచి కోలుకుంటున్న ఆయన తాజాగా మీడియాతో మాట్లాడారు. అంతా నా కళ్ల ముందే జరిగింది. ఎలా బతికానో నాకే అర్థం కాలేదు. విమానం కింద పడగానే నేను కూడా చనిపోయానని అనుకున్నా. కళ్లు తెరిచి చూసేసరికి హాస్టల్ భవనం శిథిలాల్లో ఉన్నా. శిథిలాల నుంచి మెల్లగా నడుచుకుంటూ వెళ్లా. మంటల ధాటికి నా ఎడమ చేయికి గాయమైంది' అని విశ్వాస్ తెలిపారు. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈ ప్రయాణికుడిని శుక్రవారం ప్రధాని మోదీ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విశ్వాస్‌కు ఎలాంటి



ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. బ్రిటన్‌లో నివాసముంటున్న విశ్వాస్‌కుమార్.. గుజరాత్‌లోని తన కుటుంబానికి కలిసేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటు-చేసుకుంది. ప్రమాదం జరిగిన ఎయిరిండియా విమానంలోని 11-ఏ సీటు-లో విశ్వాస్ కుమార్ కూర్చున్నారు. ప్రమాదం అనంతరం రక్తపుమరకలతో నడుచుకుంటూ వచ్చి ఆయన అంబులెన్సు ఎక్కారు. ఆ దృశ్యాలు వైరల్‌గా మారాయి. గురువారం జరిగిన ఈ ప్రమాదంలో విమానంలోని 241 మంది ప్రాణాలు కోల్పోగా.. విశ్వాస్ ఒక్కడే మృత్యుంజయుడిగా బయటపడ్డారు. ఈ ప్రమాదం వల్ల బీజే వైద్య కళాశాల వసతిగృహంలో మరో 24 మంది మృతి చెందారు.

## టీటీడీలో సంస్కరణలు... భవిష్యత్ ప్రణాళికలు

**తిరుమల జూన్ 13 (నిఘా న్యూస్)**

తిరుమలపై డ్రోన్లు ఎగరకుండా యాంటీ డ్రోన్ వ్యవస్థ తెస్తున్నామని వెల్లడిఏడాదిగా తిరుమలలో తెచ్చిన సంస్కరణలు, భవిష్యత్ ప్రణాళికలపై టీటీడీ ఈవో శ్యామలరావు మీడియాతో మాట్లాడారు. తిరుమల కొండపై ఆర్టీసీ ద్వారా రోజూ ఉచితంగా 150 ట్రిప్పులు తిప్పాలని ప్రతిపాదన పంపినట్లు వెల్లడించారు. త్వరలోనే దీనికి అనుమతులు వస్తాయన్నారు. అలిపిరి చెక్‌పాయింట్ వద్ద కార్లు, బస్సులను పూర్తిగా స్కానింగ్ చేసేందుకు అత్యాధునిక స్కానర్ల కోసం ఆరా తీస్తున్నామని, అదే విధంగా తిరుమలపై డ్రోన్లు ఎగరకుండా యాంటీ డ్రోన్ వ్యవస్థ తెస్తున్నామని చెప్పారు.తిరుమల శ్రీవారి భక్తులకు గతంతో పోలిస్తే నాణ్యమైన అన్న ప్రసాదాన్ని అందిస్తున్నామని, భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ నిర్దేశించిన ప్రమాణాలున్న ముడి పదార్థాలనే అన్న ప్రసాదాల తయారీకి వాడుతున్నట్లు పేర్కొన్నారు.మెరుగైన నిఘా కోసం ఘాట్ రోడ్లలో సోలార్ విద్యుత్తు ఆధారిత సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. టీటీడీ ఆస్తులు, వ్యవసాయ భూముల పరిరక్షణకు డిప్యూటీ ఈవో స్థాయి అధికారితో పర్యవేక్షణ చేయిస్తామని వెల్లడించారు. దళారుల కట్టడికి ఆధార్ అథెంటికేషన్ వ్యవస్థ తెస్తున్నామని అన్నారు. అదే విధంగా త్వరలో కియోస్క్‌ల ద్వారానే లడ్డూలకు రసీదులు పొందవచ్చని తెలిపారు. యాత్రికుల సందేహాలను తీర్చేందుకు, సహాయం చేసేందుకు చాట్‌బాట్‌ను ప్రవేశపెడుతున్నామని వెల్లడించారు.పలు పౌరసేవలను రాష్ట్ర ప్రభుత్వం వాట్సప్‌లో అందిస్తున్నట్లుగానే, టీటీడీకి సంబంధించి స్లాటెడ్ సర్వదర్శనం, సర్వదర్శనం, శ్రీవాణి టిక్కెట్లపై దర్శనానికి పడుతున్న సమయాన్ని, గదుల రీ ఫండ్ స్థితిని భక్తులు వాట్సప్‌లోనే తెలుసుకోవచ్చని ఈవో శ్యామలరావు తెలిపారు.హిందువులు ఎక్కువగా ఉన్న దేశాల్లో వేంకటేశ్వరస్వామి దేవాలయాలు నిర్మించాలన్న సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు, ఎన్ఆర్ఐలతో మాట్లాడుతున్నామని చెప్పారు. నిర్మాణం, నిర్వహణ వారికి ఇవ్వాలా, లేదా టీటీడీనే చేపట్టాలా అనే అంశంపై సమాలోచనలు చేస్తున్నామని టీటీడీ ఈవో వివరించారు. పెరుగుతున్న జనాభా, సాంకేతిక సవాళ్ల మధ్య భక్తుల సౌలభ్యం, పారదర్శకతతో పాటు తిరుమల పవిత్రతను, భద్రతను కాపాడటానికి అన్ని రకాలైన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఈవో శ్యామలరావు చెప్పారు.

## విశాఖ 'యోగా డే'కి...
# 40 దేశాల ప్రతినిధులు

మొదటి పేజీ తరువాయి...

చేయడమే దీని ఉద్దేశమని తెలిపారు. విశాఖలో జరిగే యోగా కార్యక్రమంలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబుతో పాటు 5 లక్షల మంది ప్రజలు హాజరవుతారని కేంద్రమంత్రి తెలిపారు.ఈ క్రమంలో ఉదయం 6.30 - 7.00 గంటల మధ్య జాతిని ఉద్దేశించి ప్రధాని ప్రసంగిస్తారని 7 నుంచి 7.45 గంటల వరకు యోగాభ్యాసం సాగుతుందని వివరించారు. ఇందులో 19 - 20 యోగాసనాలు వేస్తారని వయస్సు, జెండర్‌తో సంబంధం లేకుండా ఎక్కువ మంది చేయగలిగే యోగ ప్రక్రియలకు ఇందులో చోటు కల్పించారని కేంద్రమంత్రి తెలిపారు.రాష్ట్రంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని రికార్డు సృష్టించేలా జరపాలని ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. కనీసం రెండు కోట్ల మందికి ఈ కార్యక్రమం చేరేలా ప్లాన్ చేస్తోంది. అదేవిధంగా గిన్నిస్ వరల్డ్ రికార్డే లక్ష్యంగా విశాఖలో యోగా డే నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఐదు లక్షల మంది పాల్గొనేలా ఆర్‌కే బీచ్ నుంచి శ్రీకాకుళం బీచ్ వరకు అనుకూల ప్రాంతాలన్నింట్లో కార్యక్రమాలు జరగనున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ హాజరవుతున్న ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించి రాష్ట్రంలో యోగాభ్యాసానికి నాంది పలకాలని చూస్తున్నారు. 68 ప్రాంతాల్లో 2,58,948 మందికి యోగా సాధనకు అవకాశం కల్పించనున్నారు. ఆర్‌కే బీచ్, రుషికొండ, స్కూల్, క్రికెట్, పోలీస్, క్రీడా, నేవీ ప్రాంగణాలతో పాటు పలు ఖాళీ ప్రదేశాలను యోగా నిర్వహణకు అధికారులు గుర్తించారు.

# ఇరాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు

**ఇజ్రాయెల్ జూన్ 13 (నిఘా న్యూస్)**

పశ్చిమాసియాలో మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. శుక్రవారం తెల్లవారుజామున ఇరాన్‌పై ఇజ్రాయెల్ భీకర సైనిక చర్యకు పాల్పడింది. ఈ ఊహించని దాడిలో ఇరాన్ రాజధాని టెహ్రాన్‌తో పాటు పలు కీలక నగరాల్లో భారీ పేలుళ్లు సంభవించాయి. ఇరాన్ అణు కేంద్రాలు, సైనిక స్థావరాలే ప్రధాన లక్ష్యంగా ఈ దాడులు జరిగినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు నివేదిస్తున్నాయి. ఈ పరిణామంతో ప్రాంతీయంగా తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి, ప్రపంచ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం ఈ దాడులను ధృవీకరించినప్పటికీ, పూర్తి వివరాలను వెల్లడించలేదు. టెహ్రాన్‌లోని పలు నివాస ప్రాంతాలు కూడా దాడుల ధాటికి దెబ్బతిన్నాయని, రివల్యూషనరీ గార్డ్స్ ప్రధాన కార్యాలయం సమీపంలో మంటలు చెలరేగాయని స్థానిక మీడియా కథనాలు ప్రసారం చేస్తున్నాయి.

# 16న విచారణకు రండి

**హైదరాబాద్, జూన్ 13 (నిఘా న్యూస్):**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా ఈ-కేసులో 16న ఉదయం 10 గంటలకు విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఫార్ములా ఈ కేసులో రెండోసారి కేటీఆర్‌ను విచారించనుంది ఏసీబీ. ఫార్ములా ఈ- కేసులో గత నెల 28న విచారణకు హాజరు కావాలని మే 26న కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేశారు. అయితే, నెలాఖరులో అమెరికా, యూకే పర్యటన షెడ్యూల్ ఇప్పటికే ఖరారైనందున తిరిగి వచ్చిన తరువాత హాజరవుతానని, చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా విచారణకు సహకరిస్తానని కేటీఆర్ తెలిపారు. ఈ కేసులో గతంలోనే కేటీఆర్ సహా అప్పటి మున్సిపల్ శాఖ కార్యదర్శి అర్విందొ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డిలను ఏసీబీ విచారించింది. మరోవైపు ఈడీ సైతం ఈ వ్యవహారంలో దర్యాప్తు చేస్తోంది.

సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్ : ఏసీబీ నోటీసులపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఫార్ములా ఈ కేసులో ఈనెల16న ఏసీబీ విచారణకు సహకరిస్తానని, బాధ్యత గల పౌరుడిగా విచారణకు హాజరవుతానని తెలిపారు. పాలన చేతకాక ప్రజల దృష్టి మళ్లించే యత్నమని విమర్శించారు. ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్‌రెడ్డిను కూడా ఏసీబీ విచారిస్తోందని గుర్తు చేశారు. ఇద్దరం ఏసీబీ విచారణ ఎదుర్కొంటున్నామని, లై డిటెక్టర్ పరీక్షలకు తాను సిద్ధమని, మీరు సిద్ధమా? అని సవాల్ విసిరారు.

జనవరిలో కేటీఆర్‌ను విచారించిన ఏసీబీ : కారు రేసింగ్ కేసులో జనవరి 9న మాజీ మంత్రి కేటీఆర్ స్టేట్‌మెంట్‌ను ఏసీబీ అధికారులు రికార్డు చేశారు.

## కొమ్మినేనికి బెయిల్
# చంద్రబాబుకు చెంపపెట్టు: జగన్

మొదటి పేజీ తరువాయి...

ఆదేశాలు చంద్రబాబుకు చెంపపెట్టు వంటిదని అన్నారు. ప్రాథమిక హక్కులకు, స్వేచ్ఛకు తీవ్ర భంగకరమని కోర్టు చెప్పడం ముదావహం అని జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. అమరావతి నిర్మాణం పేరిట వేల కోట్ల అవినీతి నుంచి, తన పాలనా వైఫల్యాల నుంచి, క్షీణించిన లా అండ్ ఆర్డర్ పరిస్థితులపై తీవ్రంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రజల దృష్టిని మళ్లించడానికి తన ఎల్లో ముఠాతో కలిసి చంద్రబాబు కృత్రిమ వివాదాన్ని సృష్టించారు. అబద్ధాలు, మోసాలతో కూడిన పాలననుంచి మళ్లించడానికి, తాను చేయని వ్యాఖ్యలను కొమ్మినేనికి ఆపాదించి, దానిచుట్టూ తన ఎల్లో గ్యాంగ్‌ద్వారా పథకం ప్రకారం విషప్రచారం చేయించారు. వాటిని పట్టుకుని రాష్ట్ర వ్యాప్తంగా రౌడీయిజం చేశారు. ఆస్తులను ధ్వంసం చేశారు. మహిళల నిరసన పేరుతో ఒక ముసుగు వేసుకుని సాక్షి మీడియా యూనిట్ ఆఫీసులమీద, కార్యాలయాల మీద అరాచకంగా దాడులు చేయించారు. మీడియా స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని కాలరాశారు. చంద్రబాబు తన తప్పును తెలుసుకోకుండా ఇంకా ఆ వ్యాఖ్యలను వైఎస్సార్‌సీపీకి, సాక్షి మీడియాకు ఆపాదిస్తూ జుగుప్సాకరంగా మాట్లాడ్డంతోనే ఆయన రాజకీయ లబ్ధికోసం ఈ కుట్రపన్నారని అర్థం అవుతోంది. విశ్లేషకుడు వ్యాఖ్యలతో యాంకర్‌గా వ్యవహరించిన కొమ్మినేనికి ఏం సంబంధం అంటూ ఇవాళ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆర్డర్ చంద్రబాబు కుట్రను బద్దలు చేసింది, ఎండగట్టింది. తద్వారా ఆంధ్రప్రదేశ్‌లో అక్రమ అరెస్టుల అంశం మరోసారి దేశం దృష్టికి వెళ్లింది. వక్రీకరణలు, అబద్ధాలు ఎల్లకాలం చెల్లుబాటు కావని ట్వీట్‌లో పేర్కొన్నారు.

## పక్క రాష్ట్ర విద్యార్థులను చూపించి...
# నిధులు మింగేసిన వైసీపీ

మొదటి పేజీ తరువాయి...

42 లక్షల మందికి మాత్రమే అమ్మ ఒడి ఇచ్చిందని కాని కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు ఇచ్చామని తెలిపారు. అర్హులు ఇంకా ఉన్నా ఇస్తామని వెల్లడించారు. గత ప్రభుత్వం కంటే రూ.3,405 కోట్లు అదనంగా తల్లికి వందనం నిధులు చెల్లిస్తున్నట్లు వివరించారు. ఇప్పటి వరకూ 18.55 లక్షల మంది లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ అయ్యాయని తెలిపారు. అలానే 9,600 పాఠశాలల్లో ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడు విధానం పెట్టామని గత ప్రభుత్వంలో కేవలం 1,200 పాఠశాలల్లో మాత్రమే ఈ విధానం అమలైందని తెలిపారు. సాంకేతిక సమస్యలతో నిధులు జమ కాకపోతే వాట్సాప్ కంప్లెయింట్ ద్వారా వాటిని పరిష్కరిస్తామని మంత్రి అన్నారు. రెండు శాతం మంది తల్లుల అకౌంట్ ఇనాక్టివ్‌గా ఉన్నాయని, వారిని మెసేజ్ ద్వారా అప్రమత్తం చేశామని తెలిపారు. తల్లికి వందనంలో రూ.13 వేలు ఇచ్చి రెండు వేలు ఖాతాలో పడ్డాయన్న వైఎస్సార్‌సీపీ నేతలకు తీవ్ర పరిణామాలు తప్పవని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు. రెండు వేలు తన ఖాతాలో పడినట్లు రుజువు చేయాలని, లేకుంటే క్షమాపణ చెప్పి ప్రకటన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలా చేయకుంటే వారిపై చట్టప్రకారం ముందుకెళ్తానని తేల్చిచెప్పారు. అసత్య ఆరోపణలని గతంలో మాదిరే ఇప్పుడూ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. నిరాధార ఆరోపణలు చేసేవారులో మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఉపాధ్యాయుల బదిలీలు సోమవారం కల్లా పూర్తి చేస్తామని వెల్లడించారు. ప్రజలందరూ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఇంటర్మీడియట్‌లో అనేక సంస్కరణలు తీసుకొచ్చామని వాటిని సక్రమంగా అమలు చేసేందుకు కొంత సమయం పడుతుందని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు.

## ఉగ్రవాదులతో
# చర్చలకు సిద్ధమైన కేంద్రం

మొదటి పేజీ తరువాయి...

అప్పుల రాష్ట్రంగా మార్చారని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. తెలంగాణలో కాళేశ్వరంపై విచారణ జరుగుతోందని అన్నారు. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో ఇంజనీర్స్‌దే పాత్ర ఉందని తమకు ఏం తెలియదని అనడం సరికాదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తీర్చలేక కుంగిపోతోందని విమర్శించారు. బీఆర్ఎస్ చేసిన తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం చేయొద్దని కూనంనేని సాంబశివరావు కోరారు.సిద్దిపేట మాజీ ఎమ్మెల్యే ఎడ్ల గురువారెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మీడియాతో మాట్లాడారు. దేశ వ్యాప్తంగా చాలా అంశాలపై చర్చ జరుగుతోందని చెప్పుకొచ్చారు. ప్రజలకు హామీలు నెరవేరుస్తామని పార్టీలు మభ్య పెట్టవద్దని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా, రుణమాఫీ పూర్తిగా ఇచ్చినట్లు చెబుతూ చేతులు ఎత్తేస్తున్నారని మండిపడ్డారు. జర్నలిస్ట్‌ల కోసం ప్రభుత్వం ప్రత్యేక పాలసీని ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. ఎయిర్ ఇండియా ప్రమాదంలో మరణించిన వారికి సంతాపం తెలిపారు. ఈ ప్రమాద ఘటనపై కేంద్రం ప్రభుత్వం పెయిల్ అయిందని విమర్శించారు. మాజీ సీఎం ఈ ప్రమాదంలో మరణించడం దురదృష్టకరమని అన్నారు.

## ప్రభుత్వ స్థలం కాపాడేందుకు...
# హెడ్ కానిస్టేబుల్ పోరాటం

మొదటి పేజీ తరువాయి...

2,355 గజాల స్థలంలో 18 ప్లాట్లను చేసి ఏకంగా రిజిస్ట్రేషన్ చేసి అమాయకులను మోసం చేశారు. అందులో సదరు కానిస్టేబుల్ బాల చంద్రశేఖర్ కూడా ఒక బాధితుడే. అయితే తన స్థలం పోయినా పరవాలేదు,ప్రభుత్వ స్థలం ప్రభుత్వానికి దక్కాలని పోలీసులను ఆశ్రయించాడు. తర్వాత కోర్టులను సైతం ఆశ్రయించి ప్రభుత్వ స్థలం పరిరక్షణకు కంకణం కట్టుకున్నాడు. ఇటీవల సదరు విషయాన్ని హైడ్రా కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి, పూర్తి ఆధారాలతో ఫిర్యాదు సైతం చేశారు. అయినా ప్రభుత్వ స్థలం పరిరక్షణకు ఒక్క అడుగైనా ప్రజా ప్రతినిధులు, వేయక పోవడం చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంలో కోట్ల రూపాయలు లంచాలుగా చేతులు మారినట్లు ఆరోపణలు ఉన్నాయి. కబ్జాదారులు ప్రభుత్వ స్థలంలో లేఅవుట్ సైతం వేశారు. అయితే సదరు ప్రభుత్వ స్థలంలో కబ్జాదారులు ఇప్పటికే స్థలం చుట్టూ కాంపౌండ్ వాల్, విద్యుత్ స్తంభాలు వేసి నిర్మాణాల ప్రారంభించేందుకు సిద్ధమైనట్లు కానిస్టేబుల్ తెలిపారు. హెచ్చరిక బోర్డులను పెడతానని మాట ఇచ్చిన మేడిపల్లి ఎమ్మార్వో సైతం మౌనం పట్టణం పట్ల ఆయన ఆవేదన వ్యక్త పరిచారు.

# ప్రమాదస్థలాన్ని పరిశీలించిన మోడీ

మొదటి పేజీ తరువాయి...

ప్రమాద తీరును పరిశీలించారు. విమానం కుప్పకూలిన ఆనవాళ్లను మోడీ నిశితంగా పరిశీలించారు. ఘటనాస్థలాన్ని పరిశీలించిన తర్వాత మోదీ అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రమాదంపై సమీక్ష నిర్వహించారు. అక్కడి నుంచి నేరుగా అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రికి చేరుకున్నారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఏకైక విమాన ప్రయాణికుడు విశ్వాస్ కుమార్‌ను ప్రధాని పరామర్శించారు. గాయపడిన ఇతర మెడికోలతోనూ మోదీ మాట్లాడి ధైర్యం చెప్పారు. ఆయన వెంట గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర హెూంమంత్రి హర్ష్ సంఘవి తదితరులు ఉన్నారు. అనంతరం ఈ ప్రమాదంపై మోదీ స్పందించారు. ఇది ఊహించని పెను విషాదమని, బాధిత కుటుంబాల బాధను తాను అర్థం చేసుకోగలననంటూ విచారం వ్యక్తం చేశారు. ఆప్తులను కోల్పోయిన బాధ దీర్ఘకాలం ఉంటుందని, ఆ వేదనను మాటల్లోనే చెప్పలేమని అన్నారు. ఈ విషాద సమయంలో తన ఆలోచనంతా బాధిత కుటుంబాల గురించేనని తెలిపారు. మరోవైపు ఎయిరిండియా ఎండీ, సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ కూడా ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లి ఘటన జరిగిన తీరును పరిశీలించారు. ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించారు. బ్రిటిష్ హైకమిషన్ అధికారులు నేడు అహ్మదాబాద్‌కు చేరుకున్నారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. జాగిలాల సాయంతో మృతదేహాల కోసం శిథిలాల కింద గాలిస్తున్నారు. ఈ ప్రమాద సమయంలో విమానంలో మొత్తం 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. ఒకే ఒక్క ప్రయాణికుడు మృత్యుంజయుడిగా బయటపడ్డారు. గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపాణీ కూడా ఈ ప్రమాదంలో మృతి చెందారు. ఇక, ఈ విమానం బీజే వైద్య కళాశాల మెడికోల వసతి గృహ సముదాయంపై కూలిన సంగతి తెలిసిందే. దీంతో అందులోని 24 మంది మృత్యువాత పడ్డారు.

## కుటుంబంపై అవగాహన పెరిగేలా...
# పాఠశాలల్లో బోధన

**హైదరాబాద్ జూన్ 13(నిఘా న్యూస్)**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం విద్యాశాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్ ప్రతీ విద్యార్థికి నాణ్యమైన అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఇందుకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సీఎం తెలిపారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు-నైపుణ్యాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థను మార్పు చేయాలని సీఎం రేవంత్ సూచించారు. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్‌లో వారు తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యా శాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ- ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్ధీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## తెలంగాణ కురుమ సంఘంలో...
# కోట్ల రూపాయల కుంభకోణం

**హైదరాబాద్ జూన్ 13 (నిఘా న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం సభ్యత్వ నమోదు, సంఘం ఎన్నికలపై హైకోర్టును ఆశ్రయించినట్లు తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు కౌశిక్ శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం నగరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కురుమ సంఘం నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్య పద్ధతిలో జరగ వలసిన తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఎన్నికలను సంఘం బైలాస్ కు విరుద్ధంగా జనరల్ బాడీ సమావేశం నిర్వహించకుండా, అందరికీ సభ్యత్వ నమోదు పుస్తకాలు ఇవ్వకుండా తనకు అనుకూలంగా ఉన్న కొందరు వ్యక్తులకే ఇచ్చి నాలుగు గోడల మధ్య మండల కమిటీలు, జిల్లా కమిటీలు వేస్తుందని ఈ సందర్భంగా ఆయన ఆందోళన వ్యక్తపరిచారు. మాజీ ఎమ్మెల్సీ ప్రస్తుత అధ్యక్షుడు ఎగ్గె మల్లేశం తానే జీవితకాలం అధ్యక్షుడిగా కొనసాగాలని కుట్రపూరితంగా కుయుక్తులు పన్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ట్రస్ట్ బోర్డులో కోట్లలో అవినీతి జరిగిందని వారు ఆరోపించారు. బైలాస్ కు విరుద్ధంగా 20 ఏండ్లుగా కురుమ సంఘం అధ్యక్షుడిగా, కురుమ సంఘం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గా కొనసాగుతున్నారు. తెలంగాణ కురుమ సంఘం ఆస్తులను తన ఆస్తులుగా భావిస్తూ ఎల్బీనగర్ లోని మన్సూరాబాద్ కురుమ సంఘం ఆస్తులను "శ్లోక కార్పోరేట్ స్కూల్" కు అద్దెకు ఇచ్చి నెలకు లక్షల రూపాయలు కమిషన్లు దండుకుంటున్నారు. ఇందులో పేద కురుమ విద్యార్థులకు ఉచితంగా అడ్మిషన్లు ఇవ్వకుండా బయటి వారిలాగే లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారు. కెసిఆర్ ప్రభుత్వం కోకాపేట్ లో కురుమలకు 10 ఎకరాల స్థలం 10 కోట్లు ఇచ్చింది, ఎగ్గే మల్లేశం తన స్వార్థానికి ఎమ్మెల్సీ పదవి కోసం 5 ఎకరాల స్థలం సుమారు 500 కోట్లు విలువచేసే స్థలాన్ని తలసాని శ్రీనివాస్ యాదవ్ తో కుమ్మకై ఐదు ఎకరాలు యాదవ సంఘానికి అప్పగించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 42 బీసీ కులాలకు ఇచ్చిన విధంగా కురుమలకు కోకాపేటలో ఐదు ఎకరాలు స్థలంలో దొడ్డి కొమరయ్య ఆత్మగౌరవ కురుమ భవనం " పేరుతో కురుమ పేద విద్యార్థుల అభివృద్ధికై హాస్టల్ వసతి కోసం నిర్మించిన భవనాన్ని కోట్ల రూపాయల కమిషన్లు దండుకోవడానికి "నారాయణ కార్పొరేట్ స్కూల్ "కు దొడ్డి దారిన అగ్రిమెంట్ చేశాడు. దీన్ని తెలంగాణ రాష్ట్ర కురుమలు వ్యతిరేకిస్తున్నా పట్టించుకోకుండా ఒంటెద్దు పోకడలతో నియంతలాగా వ్యవహరిస్తున్నడు.

**కురుమ సంఘం సత్రాల నిర్మాణంలో భారీ అవినీతి**

శ్రీశైలం, యాదగిరిగుట్ట, కొమురవెల్లి పుణ్యక్షేత్రాలలో కురుమ సంఘం సత్రాల నిర్మాణంలో కమిషన్లు దండుకోవడం, బేగంబజార్ లోని రాష్ట్ర కురుమ సంఘం భవన నిర్మాణంలో దాతలు ఇచ్చిన విరాళాలలో బారీ అవకతవకలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి, వాటి ఆదాయ-వ్యయాలు గోప్యంగా ఎందుకు దాచి పెడుతున్నారని ఆయన ప్రశ్నించారు.

రాష్ట్ర కురుమ సంఘంలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరుపుకుండా ప్రస్తుత అధ్యక్షుడు ఎగ్గె మల్లేశం అంగబలం, అర్థబలం, అధికార బలం చూపిస్తూ సంఘం అంటే తన జాగీరుగా భావిస్తూ తనకు నచ్చిన, మెచ్చిన వారికి పదవులు కట్టబెడుతూ, ప్రశ్నించిన వారిపై పోలీసు కేసులు పెడుతూ నియంతృత్వ ధోరణి కొనసాగిస్తున్నారు.

కులగణనకు తూట్లు పొడిచి 30 లక్షలు జనాభా ఉన్న కురుమ సంఘాన్ని 6 లక్షలకు దిగజార్చి కురుమల అస్తిత్వం లేకుండా చేసినందుకు కురుమలందరూ ఎగ్గె మల్లేశంను కురుమ సంఘం నుంచి తరిమి కొట్టేందుకు సిద్ధంగా ఉన్నరు.

మాజీ ఎమ్మెల్సీ ప్రస్తుత అధ్యక్షుడు ఎగ్గె మల్లేశం ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి మారుతూ, కురుమ సంఘాన్ని తన వ్యాపారాలకు, రాజకీయ స్వార్థప్రయోజాల కోసం వాడుతూ, గత 20 ఏండ్లుగా కురుమల సామాజిక రాజకీయ రంగాలలో ప్రాతినిధ్యం కోసం పాటుపడకుండా నియంతృత్వ పోకడలతో, కురుమ సంఘాన్ని అస్తిత్వం లేకుండా అధోగతి పాలు చేసాడు, తెలంగాణా రాష్ట్రంలో బీసీ కులాల్లో రెండో అతిపెద్ద జనాభా కలిగిన కురుమ సంఘాన్ని ఉనికి కోల్పోయే విధంగా చేశారని కోశికే శ్రీనివాసరావు ఆరోపించారు

# మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌గా మను చౌదరి

### కలెక్టర్‌కి స్వాగతం పలికిన అదనపు కలెక్టర్లు, జిల్లారెవెన్యూ అధికారిణి



**శామీర్‌పేట/కలెక్టరేట్, జూన్ 13 (నిఘా న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గా మిక్కిలినేని మను చౌదరిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం మిక్కిలినేని మను చౌదరి జిల్లా కలెక్టరేట్ ఛాంబర్లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ముందుగా కీసర గుట్ట శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థాన అర్చకులు వేద మంత్రాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరికి జిల్లా అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, ఆర్డిఓలు, జిల్లా స్థాయి అధికారులు, ఎమ్మార్వోలు, పుష్పగుచ్చాలు అందచేసి స్వాగతం పలికారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన గెజిటెడ్ అధికారుల సంఘం



**శామీర్‌పేట/కలెక్టరేట్, జూన్13 (నిఘా న్యూస్):** మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన మిక్కిలినేని మను చౌదరిని శుక్రవారం తన ఛాంబర్‌లో మేడ్చల్ జిల్లా టిజిఓ తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు జి.వినోద్ కుమార్ సంఘం సభ్యులతో కలిసారు. ఈ సందర్భంగా శాలువతో పాటు పూల మొక్క అందించిన కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కె.కురుమూర్తి, సహ అధ్యక్షులు కె.వెంకటేశం, ఉపాధ్యక్షులు రవిందర్, యం.రఘునందన్‌గౌడ్, యం.కృష్ణ, ఝాన్సీ రాణి, జె.విజయకమారి, సంయుక్త కార్యదర్శి ఆర్.యం.వి. ఆనందరావు, కోశాధిఖారి డి.కరుణాకర్ రావు, కార్యాలయ కార్యదర్శి సాయికృష్ణ, కార్యవర్గ సభ్యులు తిరుపతి తదితరులు పాల్గోన్నారు.

# పెండింగ్ పనులను పూర్తి చేయండి

### జోనల్ కమిషనర్ ను కలిసిన కార్పొరేటర్ బండారు



**రామంతపూర్, జూలై 13 (నిఘా న్యూస్):** రామంతపూర్ డివిజన్‌లో పెండింగ్ పనులను వెంటనే పనులు ప్రారంభించాలని జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ని శుక్రవారం రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్లోని ఇంద్రనగర్ మెట్ల గల్లీ డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని, సిసి రోడ్డు పనులు ఈద్గా నుంచి మార్కండేయ స్వామి గుడి వరకు, నెహ్రూ నగర్ లో స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులను మంజూరు చేయాలని కోరినట్లు కార్పోరేటర్ తెలిపారు. జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ ఇంద్రనగర్ మెట్ల గల్లి ప్రాంతంలో సీసీ రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తానని, నెహ్రూ నగర్ లో స్ట్రాంగ్ వాటర్ డైన్ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి నిధులు కేటాయించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని కార్పొరేటర్ కు హామీ ఇచ్చారు.

# ప్రభుత్వ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

### అక్షరాభ్యాసం చేయించిన కార్పొరేటర్ శ్రీవాణి



**రామంతపూర్, జూన్ 13 (నిఘా న్యూస్):** ప్రగతి నగర్‌లోని ప్రభుత్వ ప్రైమరీ స్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి పాల్గొన్నారు. అనంతరం కొత్తగా చేరిన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎంతోమంది మేధావులు ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ఉన్నత స్థానాలను అధిరోహించారని, ప్రభుత్వ పాఠశాలలను చిన్నగా చూడకుండా ప్రతి తల్లి తండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ప్రైవేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని ఈ సంవత్సరం పదవ తరగతి, ఇంటర్, డిగ్రీల్లో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు అత్యుత్తమ ఫలితాలు సాధించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మధుసూదన్, ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ మెంబర్ అంబటి భాగ్యలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

**అంబర్‌పేట, జూన్ 13(నిఘా న్యూస్):** ఈనెల 14వ తేదీ శనివారం అంబర్ పేట నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో కరెంటు సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని సిబిడి, ఎడిఇ జి. నాగేశ్వరరావు తెలిపారు. వాటి వివరాలను ఆయన వెల్లడించారు. చెట్ల కత్తిరింపు, మూలధనం, డీసీ డబ్ల్యూ పనులు చేయవలసి ఉన్నందున కరెంట్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ
SOUTHERN POWER
DISTRIBUTION COMPANY OF TELANGANA LIMITED
A Government of Telangana Undertaking

## ప్రభుత్వ పాఠశాలలో..

# పాఠ్యపుస్తకాలు దుస్తుల పంపిణీ

**ఉప్పల్, జూన్ 13 (నిఘా న్యూస్):** ఉప్పల్ శ్రీరామ కాలనీ కచ్చిర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు దుస్తులను కార్పొరేటర్ రజిత రెడ్డి పంపిణీ చేశారు. విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని ఉప్పల్ ఆమె పేర్కొన్నారు. ఏదైనా సాధించాలనుకుంటే అది చదువుతో మాత్రమే సాధ్యమవుతుందన్నారు. ఉప్పల్ లోని కచ్చిర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కార్పొరేటర్ పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, నోట్ పుస్తకాలను శుక్రవారం పంపిణీ చేశారు. అదేవిధంగా పాఠశాలకు ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధంగా కృషి చేసిన ఉపాధ్యాయులకు, సహకరించిన తల్లిదండ్రులను ఉప్పల్ కార్పొరేటర్ అభినందించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించి సర్వనాశనం చేసిందని ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆరోపించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్య పైన ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. పాఠశాల తరగతి గదులు తెరుచుకోక ముందే విద్యార్థులు చదువుకునే పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, దుస్తులను పాఠశాలకు చేరాయన్నారు. విద్యపై కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెట్టిన ప్రత్యేక దృష్టికి నిదర్శనమన్నారు. ఉప్పల్ లో పేద విద్యార్థులకు భవిష్యత్తు తరాలకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా అందరి సహాయ సహకారాలతో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా మౌలిక వసతులు అందుతున్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు భోజనం, విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులను తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. రానున్న కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లోనే పోటీతత్వం ఉంటుందని ప్రైవేటు బదులను ప్రైవేటు పాఠశాలల వైపు కన్నెత్తి చూడకుండా ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థులు రావాలని సూచించారు. ఉప్పల్ ప్రభుత్వ పాఠశాలకు రెండు కోట్ల రూపాయలు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రావు, డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, సల్ల ప్రభాకర్ రెడ్డి,సత్తి రెడ్డి, సోమ బాలమణి, ఉపోజి మధు చారి, ముదిగొండ రవి, అఫ్జల్,నవీన్ గౌడ్, ప్రశాంత్ రెడ్డి, వహీద్ ,హరి యాదవ్, వంశి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు

### డీలిమిటేషన్ అభ్యంతరాలపై మొక్కుబడిగా విచారణ

**కరీంనగర్‌రూరల్, జూన్ 13 (నిఘా న్యూస్):** కరీంనగర్ మున్సిపాలిటీ పరిధిలో విలీన గ్రామమైన దుర్శెడ్ గ్రామంలో డీలిమిటేషన్ ప్రక్రియ సజావుగా జరగలేదని దుర్శెడ్ మాజీ ఉప సర్పంచ్ సుంకిశాల సంపత్ రావు జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన మున్సిపల్ టీ.పి.ఎస్. అధికారి సంధ్య తన సిబ్బందితో కలిసి దుర్శెడ్ గ్రామానికి వచ్చారు. అయితే వారు ఫీల్డ్ లో పూర్తిగా పరిశీలించకుండా కేవలం ఫిర్యాదు ఇచ్చిన వ్యక్తులకు ఫోన్ చేసి, దుర్శెడ్ స్టేజి వద్దకు రమ్మని చెప్పి అక్కడే వివరాలు అడిగి పరిమిత స్థాయిలో విచారణ చేసి తిరిగి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా కంప్లైంట్ దారులు దుర్శెడ్ మాజీ ఉప సర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, గోపాలపూర్‌కు చెందిన ఊరడి మల్లారెడ్డిలు మాట్లాడుతూ ప్రస్తుత 3వ డివిజన్ లో గల్లంతైన ఓట్ల విషయమై సుమారు 933ఓటర్లు ఏ డివిజన్‌కు చేర్చబడ్డారో స్పష్టత ఇవ్వాలని కోరినప్పటికీ అధికారులు ఎలాంటి ఫీల్డ్ విజిట్ చేయకుండా, అంతా మేము చూసుకుంటాం అనే ముక్తసరి సమాధానంతో వెళ్లిపోయారని విమర్శించారు. కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో స్పందించి రావడం అభినందనీయమే కానీ, అసలు సమస్యపై సీరియస్‌గా



పరిశీలన జరగకపోవడం తీవ్ర నిరాశ కలిగించిందన్నారు. ఇది న్యాయమైన ప్రజా సమస్యగా భావించి మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# చర్లపల్లిలో పర్యటించిన ఉప్పల్ ఎమ్మెల్యే



**కీసర, జూన్ 13 (నిఘా న్యూస్):** చర్లపల్లి డివిజన్‌ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే చర్లపల్లి డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో కుషాయిగూడ, వివిన్‌రెడ్డి నగర్, సాయి కృష్ణ ఎంక్లేవ్, శివ సాయి నగర్, న్యూ వాసవి శివ నగర్, వైష్ణవి ఎంక్లేవ్, సోనియా గాంధీ నగర్, డీసీ. కాలనీ, చర్లపల్లి విలేజ్, బిఎన్ రెడ్డి నగర్‌లో మంజూరు చేయించిన పలు అభివృద్ధి కార్యక్రమాల పనులను పరిశీలించడానికి, కాలనీల సమస్య పరిష్కారానికి అధికారులతో కలిసి పర్యటించారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వాటర్ వర్క్స్, జిహెచ్ఎంసి పరిధిలోని అన్ని పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. పార్టీలకు అతీతంగా ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. అనంతరం ఎమ్మెల్యే కుషాయిగూడలోని బస్తి దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బంది సమయానికి రావాలని ఆదేశించారు. అంగడివాడి కేంద్రాన్ని సందర్శించి అక్కడి నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పిల్లలకు మంచి ఆహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ కాలనీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హబ్సిగూడ ప్రభుత్వ పాఠశాలలో అక్షరాభ్యాసం

### కాలేరు యమునా బాయ్ ట్రస్ట్ చైర్మన్

**హబ్సిగూడ, జూన్ 13 (నిఘా న్యూస్):** హబ్సిగూడ డివిజన్ పరిధిలోని హబ్సిగూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు నిర్వహించిన అక్షరాభ్యాసం కార్యక్రమంలో కాలేరు యమున బాయ్ ట్రస్ట్ చైర్మన్ కాలేరు జై నవీన్, స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పుష్ప, కాలేరు జై నవీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలేరు యమున బాయ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలుగా హబ్సిగూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు స్టడీ మెటీరియల్‌ను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు చేయూత నందించాలని ఉద్దేశంతో యమునా భాయ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కు నోటు పుస్తకాలు, స్టడీ మెటీరియల్‌ను గత ఐదు సంవత్సరాలుగా అందజేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ విజయ్



కుమార్, స్కూల్ స్టాఫ్ సుజాత, కళ్యాణి, అనిత, లక్ష్మి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా షీ టీంపై అవగాహన కార్యక్రమాలు

**నారాయణపేట, జూన్ 13 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా లో మహిళల రక్షణ కోసం షీటీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, గృహహింసకు గురైన ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు బస్టాండ్ల దగ్గర, గ్రామాలలో, కాలనీలలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లకు గురైనా, ఉద్యోగ మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా, బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర



న్యాయం చేకూరుస్తామని ఎస్పీ తెలిపారు. షీటీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ ద్వారా మహిళలు సామాజిక మాద్యమాలైన ఫేస్బుక్,వాట్సాప్,ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, వాటిలో ఫొటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేరుగా సంప్రదించలేని వారు షి టీమ్ 8712670398 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

# టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా పల్లె శ్రీనివాస్ గౌడ్



**ఆలేరు, జూన్ 13 (నిఘా న్యూస్):** ఆలేరు మండల కేంద్రంలోని మంతపురి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పల్లె శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల టీపీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు ఉత్తర్వుల జారీ చేశారు. ఈ మేరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుమహేష్ కుమార్ గౌడ్, పల్లె శ్రీనివాస్ గౌడ్ కు నియామక పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పల్లె శ్రీనివాస్ గౌడ్‌ను నియమించారు. శుక్రవారం గాంధీభవన్ లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ టీ.మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి శాలువాతో సన్మానించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి నాగయ్య కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



**ఆలేరు, జూన్ 13 (నిఘా న్యూస్):** ఆలేరు పట్టణంలోని ఒకటవ వార్డులో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు అధికారులలు ప్రజాప్రతినిధుల సమక్షంలో భూమి పూజ జరిగింది. ఈ సందర్భంగా తమ సొంత ఇంటి కలను నెరవేర్చినందుకు లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ చింతల పాణి సునీత, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి. ఆలేరు మున్సిపల్ కమిషనర్ బర్ల శ్రీనివాస్ మున్సిపల్ మేనేజర్ జగన్మోహన్ వార్డు ఆఫీసర్ స్రవంతి దొనకొండ కృష్ణ యాదగిరి శివ చింటూ ఎండి బద్రు, లబ్ధిదారులు వల్లాల సమ్మక్క జూకంటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి వర్ధంతి



**నారాయణపేట, జూన్ 13 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా ఊట్కూరు మండల కేంద్రంలో శుక్రవారం మక్తల్ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి రెండవ వర్ధంతి చిత్రపటానికి పూలమాలలు వేసి వర్ధంతి జరుపుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్ పండ్లు పంపిణీ చేశారు. వర్ధంతిలో పాల్గొన్న ఊట్కూర్ మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు దయాకర్ రెడ్డి మిత్రులు ప్రభుత్వ ఆసుపత్రి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దయాకర్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివి అని సూర్యప్రకాశ్ రెడ్డి, మోహన్ రెడ్డి అన్నారు.

# ఉప్పల్ ఆర్టీఏ అధికారుల తనిఖీలు

### ఫిట్నెస్ లేని 45 వాహనాల సీజ్




**బోడుప్పల్, జూన్ 13(నిఘా న్యూస్):** ఉప్పల్ బస్ డిపో వద్ద ఉప్పల్ ఆర్టీఏ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ రవిందర్ రెడ్డి అధ్వర్యంలో ఆర్టీఏ అధికారులు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. స్కూల్ బస్సులు, వ్యాన్‌ల ఫిట్నెస్, వాటి వాలిడిటీ,డ్రైవర్ అర్హత కలిగిన ఉన్నారా, ట్రాన్స్పోర్ట్ వాహనమేనా అని తనిఖీలు విస్తృతంగా చేపట్టారు. రెండు రోజులుగా సుమారు 45వాహనాలను సీజ్ చేసినట్లు వెహికిల్ ఇన్స్పెక్టర్ రవిందర్ రెడ్డి తెలిపారు. ఫిట్నెస్ కోసం వాహనదారులకు గడువు ఇచ్చిన కూడా కొన్ని వాహనాలు ఫిట్నెస్ చేసుకోలేదు, వాటిని గుర్తించి సీజ్ చేయడం జరుగుతుందని వెహికిల్ ఇన్స్పెక్టర్ రవిందర్ రెడ్డి పేర్కొన్నారు. స్కూల్ యాజమాన్యాలు తప్పకుండా స్కూల్ బస్సులకు ఫిట్నెస్ చేయించాలని సూచించారు. ఫిట్నెస్ లేని బస్సులు తిప్పడం వల్ల ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. స్కూలు యాజమాన్యాలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లకుంట డివిజన్ లో మొక్కలు నాటిన కార్పొరేటర్ అమృత. ఈ కార్యక్రమంలో బిజెపి సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ గౌతమ్ రావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.
– అంబర్‌పేట, జూన్ 13(నిఘా న్యూస్):

## జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన స్నేహ శబరీష్



**వరంగల్, జూన్ 13 (నిఘా న్యూస్):** హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్ గా స్నేహ శబరీష్ శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన నూతన కలెక్టర్ స్నేహ శబరీష్ కు జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జడ్పీ సీఈవో విద్యాలత, ఇతర శాఖల జిల్లా అధికారులు, తహసీల్దారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పూల మొక్కలు, పుష్పగుచ్ఛాలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వేళకు రాని ఒడ్డుగూడెం పల్లె దవాఖాన డాక్టర్





**ఇల్లందు, జూన్ 13 (నిఘా న్యూస్):** ఇల్లందు మండలం ఒడ్డుగూడెం గ్రామపంచాయతీ లోని పల్లె దావఖాన డాక్టర్ అందుబాటులో ఉండటం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. పనిచేసేది ఒడ్డుగూడెం ఉండేది మహబూబాబాద్ ఎప్పుడు ఉంటారో ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి అంటున్నారు. గ్రామానికి వైద్య సేవలు అందించే డాక్టర్ అందుబాటులో లేక వ్యాధుల బారిన పడిన ప్రతి ఒక్కరు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తుందని అంటున్నారు. డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో డాక్టర్ చేసే పనులు ఆయాలు చేస్తున్నారని ఏ వ్యాధికి ఏ మందులు ఇస్తున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొందన్నారు. పల్లె దావఖాన డాక్టర్ గ్రామాల ప్రజలకు సరైన వైద్య సేవలు అందించక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి పల్లె దావకఖాన డాక్టర్ అందుబాటులో ఉండేలా చూడాలని జిల్లా అధికారులను స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థుల బస్సు పాస్ చార్జీలు పెంచడం తగదు



**ఆలేరుమండలం, జూన్ 13 (నిఘా న్యూస్):** తెలంగాణలో విద్యార్థులు బస్సు పాస్ చార్జీలు పెంచడం తగదు అని రేపాక పవన్ కుమార్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రమైన ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన అభయ హస్తం ఒట్టి బోగస్ అనే విమర్శించారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు పేద విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం శాపంగా మారిందని రేపాక పవన్ కుమార్ అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో తన పిల్లలను చేర్చిన ఉపాధ్యాయుడు



**ఇల్లందు, జూన్ 13 (నిఘా న్యూస్):** ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం కోమట్ల గూడెంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోమట్ల గూడెం నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.శారద ప్రోత్సాహంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 21ఫీట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సంతోష్ కుమార్ కూతురు, బి.అంకితను ఆరవ తరగతి కోమట్ల గూడెం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు అడ్మిషన్ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ బడిలోనే బోధన మంచిగా జరుగుతుందని ప్రైవేట్ బదులకంటే ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని అందుకే తమ పిల్లల్ని ప్రభుత్వ బదులలో జాయిన్ చేస్తున్నామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు 21ఫీట్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సంతోష్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విమానం ప్రమాదం అత్యంత బాధాకరం



**తిరుపతి, జూన్ 13 (నిఘా న్యూస్):** జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండల స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షుడు పఠాన్ మస్తాన్ భాష మీడియా సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహ్మదాబాద్ విమానం ప్రమాదం అత్యంత బాధాకరమని, మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని తెలియజేశారు. అందులో విమానం మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంపై కూలడం దురదృష్టకర సంఘటన. సాంకేతిక సమస్యలు ఉన్న విమానానికి ఎలా అనుమతించారని చిత్తూరు జిల్లా డీసీసీ వైస్ ప్రెసిడెంట్ పఠాన్ మస్తాన్ బాషా ప్రశ్నించారు.

# యాపర్ల గ్రామంలో బండ లాగుడు పోటీలు



### గ్రామాల భివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినఎమ్మెల్యే

**పెబ్బేరు, జూన్ 13 (నిఘా న్యూస్):** గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమంలో శంకుస్థాపన చేశారు. మొదటగా యాపర్ల గ్రామంలో బండలాగుడు పోటీలను ప్రారంభించి అంగన్వాడి భవన నిర్మాణానికికి పూజ చేశారు. అయ్యవారిపల్లి, ఈర్లదిన్నె, కొత్త సూగురు, బునియాదిపురం, రంగాపురం, తోమాలపల్లి, శాఖాపూర్, పెబ్బేరు మున్సిపాలిటీలో చెలిమిళ్ళ, గ్రామాలలో గ్రామపంచాయతీ భవన నిర్మాణాలకు భూమి పూజ చేసి అంగన్వాడి నూతన భవన నిర్మాణానికి, పాఠశాల ల్యాబ్, శంకుస్థాపన చేశారు. పాఠశాల ల్యాబ్, రంగాపురం గ్రామంలో హమాలి సంఘం భవనం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10ఏళ్ల నుంచి చేయలేని ఎన్నో అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సంవత్సరం కాలంలోనే చేపట్టినట్లు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,పెబ్బేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి,వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,రంగాపురం కాంగ్రెస్ నాయకులు బి.రాంచంద్రారెడ్డి, యాపర్ల రాంరెడ్డి,గంధం రంజిత్ కుమార్,పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట్రాములు, యుగంధర్ రెడ్డి మాజీ ఎంపీపీ కురుమూర్తి, శ్రీహరి రాజు,గంధం రాజశేఖర్, వెంకటేష్ సాగర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దింటి రామకోటి, సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య ఇందిరమ్మ కమిటీ మెంబర్ బాపనపల్లి రమేష్,ఎంపీడీవో రవీందర్,ఎంపీఓ రోజారెడ్డి, పంచాయతీరాజ్ డిఈ శ్రీనివాసులు, ఏఈ కార్తీక్,పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపాటి ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం వహించద్దు



**మహేశ్వరం, జూన్ 13(నిఘా న్యూస్):** జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలో కాలనీ, బస్తీలలో ఏర్పాటు చేసే వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని జల్పల్లి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ యూసుఫ్ పటేల్ అన్నారు. షాహీన్ నగర్ లో బాలాపూర్ ఆరోగ్య కేంద్రం వైద్యులు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. యూసుఫ్ పటేల్ ముఖ్య అతిథిగా విచ్చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. 200 మందికి ఉచిత వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా యూసుఫ్ పటేల్ మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం సైఫ్ కాలనీలో కొంతమంది కాలనీవాసులు వాంతులు, విరోచనాలు చేసుకున్నారన్నారన్నారు. జ్వరం వంటి లక్షణాలు కనిపించాయన్నారు. తనకు ఈ సమాచారం అందగానే బాలాపూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బాలమణి సూపర్‌వైజర్ రాజేంద్ర రెడ్డితో మాట్లాడి ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. అడగ గానే వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు బాలపూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బాలమణి, వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. అనేక బస్తీలు కాలనీలు ఉన్నాయని, చాలామంది పేదలు అనారోగ్యానికి గురైనా, ప్రైవేట్ దవాఖానల్లో మెరుగైన వైద్యం చేయించుకునే స్థితిలో లేరని, వారందరికీ నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు అధ్యక్షుడు షేక్ మునీర్, క్రియాశీల నాయకులు ఎండి మోయిన్, ముస్తఫా అట్టాస్, అహ్మద్ విధాని, ముస్తఫా ఖాన్, కాలనీ బస్తి వాసులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య



- రాజీవ్ గృహకల్పలో అక్షరాభ్యాసం
- మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి

**ఘట్‌కేసర్, జూన్ 13 (నిఘా న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య దొరుకుతుందని పోచారం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో శుక్రవారం జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగ ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని విద్యార్థులకు చక్కటి విద్యను అందించడంలో చురుకైన పాత్ర పోషిస్తారు. కాబట్టి ప్రభుత్వ పాఠశాలల్లోనే మీ పిల్లలను చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. ముందుగా పాఠశాలలోని సరస్వతి దేవి విగ్రహానికి పూజలు నిర్వహించి విద్యార్థులకు అక్షరాభ్యాసాన్ని చేయించారు. విద్యార్థులకు ప్రభుత్వం తరపున వచ్చినటువంటి పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్యపుస్తకాలు ఉచిత భోజనం అందిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తారని ఆయన తెలిపారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఈ చలాన్ ఏర్పాటు చేయించి చక్కటి విద్యను అందేలా చూస్తామని ఆయన అన్నారు. అవసరమైతే నా సొంత ఖర్చులతో ఒక విద్యా వాలంటీర్నీ ఏర్పాటు చేయించి మెరుగైన విద్య అందేలా చూస్తానని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి సురేష్, ఉపాధ్యాయులు ఎం సరిత, డి జంగారెడ్డి విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థ బలోపేతంపై ప్రత్యేక దృష్టి

### ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





**పెద్దశంకరంపేట్, జూన్ 13 (నిఘా న్యూస్):** పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తూ విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని, ప్రతి ఒక్కరు తమ పిల్లలు ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం పెద్ద శంకరంపేట కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో నూతన విద్య సంవత్సరాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, పాఠశాల యూనిఫామ్ లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని ఉద్దేశంతోనే మధ్యాహ్న భోజనంలో మంచి ఆహారాన్ని అందిస్తున్నామని అలాగే, నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ వంటి తరగతులను కూడా ఈ సంవత్సరం నుంచే ప్రారంభం జరుగుతుందన్నారు. పదవ తరగతి చదివే విద్యార్థులకు సాయంత్రం సమయంలో స్పెషల్ తరగతులను నిర్వహిస్తుండగా విద్యార్థులకు స్నాక్స్ అందివ్వడం జరుగుతుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నూతన విద్యా సంవత్సరంలో పాఠశాలలు పున్న ప్రారంభం కాగానే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ లను అందించడం గొప్ప విషయం అని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాణ్యమైన విద్యను అందించడానికి ప్రత్యేక చోరవ తీసుకొని దృష్టి సారించారని అన్నారు. విద్యార్థులకు యూనిఫామ్‌లు కుట్టించడానికి మహిళలకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ డి.వెంకటేశం నాయకులు సురేందర్ రెడ్డి, నారా గౌడ్, రాయిని మధుసూదన్, సంతోష్ కుమార్. సంగమేశ్వర్ సెట్, దేవేందర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కాలేరు



**అంబర్‌పేట, జూన్ 13(నిఘా న్యూస్):** అంబర్ పేట డివిజన్ ప్రేమ్ నగర్‌లో రూ.4లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న డ్రైనేజీ పైప్ లైన్ పనులను ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, డివిజన్ కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమనగర్ బస్తీలలో పర్యటించి స్థానికంగా ఉన్నటువంటి డ్రైనేజీ, మంచినీటి సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అక్కడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు. అనంతరం న్యూ పటేల్ నగర్ సరస్వతి స్కూల్ సమీపంలో డ్రైనేజీ సమస్య అధికంగా ఉండడంతో సమస్యని సంబంధిత అధికారులు, కార్పొరేటర్‌తో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు.అక్కడ కొత్త డ్రైనేజీ పైప్ లైన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డిజిఎం విష్ణువర్ధన్ రావు, ఏఈలు ప్రదీప్ కుమార్, మజీద్, వర్క్ ఇన్స్పెక్టర్‌లు రమేష్, దుర్గ, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సిద్దార్థ ముదిరాజ్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు,మైనార్టీ నాయకులు, స్థానిక బస్తీ ప్రజలు పాల్గొన్నారు.

## కనకాపూర్ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం



**లోకేశ్వరం, జూన్13 (నిఘా న్యూస్):** కనకాపూర్ గ్రామంలో శుక్రవారం మున్నూరు సంఘం నూతన మున్నూరు కాపు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దెబ్బడి భూమన్న,బోడోల్ల రాజు, వైస్ ప్రెసిడెంట్ బైరి సుదర్శన్, కోశాధికారి క్యామ రమేష్ తో పాటు కార్యవర్గ సభ్యులు ఓంకార్ దేవేందర్, నక్క లస్మన్న,బోడోల్ల పోశెట్టి, నక్క రుకేష్,క్యమ గంగాధర్, మెంబర్లుగా ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ నీతి నిజాయితీ సంఘంలో పనిచేయాలని ఎవరు కూడా మద్యం తాగి సంఘంలోకి రాకూడదని, సమాజంలో మంచి పనులు చేసి సంఘంతో పాటు గ్రామం పేరు జిల్లాలో తీసుకొచ్చే విధంగా చూడాలని తెలిపారు. అందరూ కలిసి కట్టుగా ఏలాంటి సమస్యలు ఉన్న కూర్చొని చర్చించుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో, మున్నూరు కాపు కమిటీ సభ్యులతో పాటు సంఘ సభ్యులు ఉన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు యూనిఫాం అందజేత



**బాలాపూర్, జూన్ 13 (నిఘా న్యూస్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 39వ వార్డు డివిజన్ కమలానగర్ కాలనీ లోని మండల ప్రాథమిక పాఠశాలలో మాజీ కార్పొరేటర్ మాదరి సురేఖ రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థిని విద్యార్థులచే అక్షర అభ్యాసం చేయించి,రాష్ట్ర ప్రభుత్వం తరపున ఉచితంగా స్కూల్ యూనిఫామ్‌లు, పాఠ్య పుస్తకాలు అందేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారుల అక్షరాభ్యాసం



**తూప్రాన్, జూన్ 13 (నిఘా న్యూస్):** మూడేళ్లు నిండిన చిన్నారులకు అక్షరాభ్యాసం చేసే కార్యక్రమాన్ని తూప్రాన్ మండలంలోని నరసంపల్లి పాఠశాలలో ఏర్పాటుచేసి నిర్వహించారు. ముఖ్యంగా మూడు సంవత్సరాలలోపు నిండిన చిన్నారులకు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమక్షంలో అక్షర అభ్యాసానికి బీజం వేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జింక మల్లేశం, మాజీ సర్పంచి కత్తుల సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు విన్నారెడ్డి, ఉపాధ్యాయురాలు జ్యోతి, సెక్రెటరీ రోజా గౌడ్, అంగన్వాడీ టీచర్ చింతల సుగుణ తదితరులు ఉన్నారు.

## బాటశింగారంలో సామూహిక అక్షరాభ్యాసం



**అబ్దుల్లాపూర్‌మెట్, జూన్ 13 (నిఘా న్యూస్):** అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధి బాటసింగారం గ్రామములోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సామూహిక అక్షరాబ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెడ్ మాస్టర్ యాదగిరి, ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ సంతోష, టీచర్స్ రమ్య, పుష్ప, పార్వతి, కవిత, గ్రామ పెద్దలు ఎర్రవెల్లి మారుతీ ప్రసాద్ , గోపి, పెంటయ్య, నవీన్, రాజు పాల్గొన్నారు.



బన్సీలాల్ పేట డివిజన్‌లోని జీవైఆర్ కాంపౌండ్ డబుల్ బెడ్ రూమ్‌కు చెందిన గౌరె రమేష్(41) గురువారం భవనంపై నుండి దూకి మరణించిన సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం మృతదేహం వద్ద నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సహా బిఆర్ఎస్ నాయకులు లక్ష్మీపతి ప్రేమ్ కుమార్, కాలనీ అధ్యక్షుడు వెంకట్ బాబు తదితరులు పాల్గొన్నారు.

– సనత్‌నగర్, జూన్ 13 (నిఘా న్యూస్):

## వితంతు మహిళలు నగదు సాయానికి దరఖాస్తు చేసుకోవాలి



**వలిగొండ, జూన్ 13(నిఘా న్యూస్):** వలిగొండ మండల ప్రజలు 2017వ సంవత్సరం తరువాత భర్త చనిపోయిన వితంతు మహిళలకు ప్రభుత్వం వారు అందించిన నేషనల్ అమ్లి బెనిఫిట్స్ స్కీం కింద 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తారు. ఈ పథకానికి కావలస పత్రములు మరణ ధ్రువీకరణ పత్రం ఆధార్ కార్డు, రేషన్ కార్డు బ్యాంక్ పాస్ బుక్ జత చేసి మీసేవ కేంద్రంలో అప్లోడ్ చేసుకుని, ఆ దరఖాస్తు పత్రమును మండల రెవెన్యూ కార్యాలయానికి అందజేయలని మండల తహసిల్దార్ జి.దశరథ తెలిపారు.

## అంగవైకల్యం వారిని గుర్తించి, శస్త్ర చికిత్స చేయించాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్, జూన్ 13 (నిఘా న్యూస్):** జిల్లా పరిధిలోని అంగవైకల్యం గల వారిని గుర్తించి, అంగవైకల్యం నిర్ధారణ పరీక్షలు చేయించి వారికి శస్త్ర చికిత్స చేయించాలని జిల్లా పాలన అధికారి ప్రతీక్ జైన్ సూచించారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ ఆధ్వర్యంలో ఆకార్ ఆశ స్వచ్ఛంద సంస్థ సభ్యులు వికారాబాద్ మండల కేంద్రంలోని ఆరోగ్య సిబ్బందికి, పూడూరు ఆరోగ్య పరిధిలోని వైద్య సిబ్బందికి, అంగన్వాడి టీచర్లకు ముందస్తు అంగవైకల్య పరీక్షలు చేయు విధానంపై శిక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పాలన అధికారి ప్రతీక్ జైన్ హాజరై శిక్షణ కార్యక్రమమును ఉద్దేశించి మాట్లాడుతూ పైన సూచించిన స్వచ్ఛంద సంస్థ ద్వారా మండల కేంద్రాలలో ఆరోగ్య శిబిరాలను నిర్వహించి, అంగవైకల్య నిర్ధారణ పరీక్షలు చేయించాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్, పూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ దేవిక రెడ్డి, సిద్ధలూరు డాక్టర్ సుధాకర్ రెడ్డి, రామయ్యగూడ డాక్టర్ నిఖిల్ కుమార్, డాక్టర్ సౌమ్య, కొత్త గడి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కృప, సిడిపిఓ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## రహదారులపై మురుగునీరు పారకుండా చర్యలు



**మహేశ్వరం, జూన్ 13(నిఘా న్యూస్):** రహదారులపై మురుగునీరు పారకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జల్పల్లి మున్సిపాలిటీ కమిషనర్ వెంకట్రావ్ తెలిపారు. వంద రోజులు ప్రణాళికలో భాగంగా శుక్రవారం జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ కాలనీలో రహదారులపై మురుగునీరు పారకుండా గల్ఫర్ మెషిన్ ఏర్పాటు చేసి పొంగుతున్న మ్యాన్ హెూళ్ళను క్లీనింగ్ చేయించారు. రహదారులపై మురుగునీరు పారకుండా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వంద రోజుల ప్రణాళికలో భాగంగా శ్రీరామ కాలనీ 18,19,20వార్డులో పర్యటించడం జరిగిందన్నారు. మురుగు నీటి సమస్యలను పరిష్కరించానన్నారు. ఈ వంద రోజుల్లో భాగంగా ప్రతిరోజు ఏదో ఒక కాలనీలో పర్యటించి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పల్లపు శంకర్, అధికారి శ్రీనివాస్, సూపర్వైజర్ బుడమాల కుమార్ పాల్గొన్నారు.

## రీ వెరిఫికేషన్‌లో సత్తా చాటిన పుష్పాల నిశ్విక




**కరీంనగర్, జూన్13 (నిఘా న్యూస్):** పట్టణంలోని హనుమాన్ నగర్‌లో ఉన్న బ్లూ బెల్స్ హైస్కూల్ విద్యార్థులు రీ వెరిఫికేషన్ ఫలితాలలో ప్రతిభను చూపారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థిని పుష్పాల నిశ్విక గణితంలో మొదటగా ప్రకటించిన 94 మార్కులకు బదులుగా, రీ వెరిఫికేషన్‌లో పూర్తి 100 మార్కులు సాధించడంతో, ఆమె మొత్తం మార్కులు 578కి చేరాయి. ఈ విజయంతో నిశ్విక ఈ ఏడాది ఎస్ఎస్ సి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి, బ్లూ బెల్స్ పాఠశాల ఖ్యాతిని మరింతగా పెంచింది. పాఠశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ జంగా సునీత మనోహర్ రెడ్డి నిశ్వికను అభినందించి, భవిష్యత్తు కోసం ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఈ సందర్భంగా నిశ్వికను సన్మానించారు. బ్లూ బెల్స్ పాఠశాల విద్యార్థులు ప్రతీ ఒక్కరూ అభ్యాసంలో నిబద్ధత, గురుజనుల మార్గదర్శనంతో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# హిందువులపై అక్రమ కేసులను ఎత్తి వేయాలి

### జల్పల్లిలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన అందెల శ్రీరాములు యాదవ్



**మహేశ్వరం, జూన్ 13(నిఘా న్యూస్):** అమాయక హిందువులపై బనాయించిన అక్రమ కేసులను ఖండిస్తున్నామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు అన్నారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని లక్ష్మీగూడా ప్రాంతంలో బక్రీద్ మరుసటి రోజు ఆదివారం రాత్రి సమయంలో గోమాత కళేబరాలను అక్రమంగా తరలిస్తున్న డీసీఎం వాహనాన్ని అడ్డుకున్న సంఘటనకు సంబంధించి, మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లిలో నివసిస్తున్న అమాయక హిందువులపై పోలీసులు అక్రమంగా కేసులు నమోదు చేసి, వారిని చంచలగూడ జైలుకు రిమాండ్‌కు పంపిన సందర్భంగా ఆయన శుక్రవారం జల్ పల్లి గ్రామంలో బాధితుల కుటుంబాలను పరామర్శించేందుకు వారి నివాసానికి వెళ్లి అరెస్ట్ అయిన హిందూ యువకుల కుటుంబ సభ్యులను ఓదార్చి,వారికి ధైర్యాన్ని అందించారు. ఈ కష్ట సమయంలో వారి కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, న్యాయపరమైన సహాయంతోపాటు భారతీయ జనతా పార్టీ వారి వెంట నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమాయకులను లక్ష్యంగా చేసుకుని వత్తిడి చర్యలు కొనసాగితే, కాషాయ దళం మౌనంగా ఉండదని, ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమించేందుకు సిద్ధంగా ఉన్నామని పోలీస్ శాఖను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు మనోజ్, బిజెపి సీనియర్ నాయకులు గొరిగే మల్లేష్, శాంత కుమార్, నర్సింగ్ గౌడ్, సంతోష్, గొరిగే శ్రీకాంత్, శివ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, షేర్ సింగ్, హరికృష్ణ, శివ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ అడ్మిషన్ల సంఖ్యను పెంచాలి



### విద్యార్థులలో చైతన్యం కల్పించాలి
### ఇంటర్ బోర్డు డిప్యూటీ సెక్రటరీ చిత్రం యాదగిరి



**జనగామ, జూన్ 13 (నిఘా న్యూస్):** ప్రభుత్వ ఇంటర్ విద్యలో త్వరలో విప్లవాత్మక మార్పులను ప్రవేశ పెట్టేందుకు ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు తెలంగాణ ఇంటర్ బోర్డు డిప్యూటీ సెక్రటరీ చిత్రం యాదగిరి అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, ధర్మక%శీ%చ, జనగామ నందు ప్రిన్సిపాల్, అధ్యాపకుల బృందం నిర్వహిస్తున్న అడ్మిషన్ ప్రక్రియను శుక్రవారం వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. అధ్యాపకులు విద్యార్థులకు అనుకూలంగా భోధన పద్ధతులు పాటిస్తూ విద్యార్థులలో దాగియున్న నైపుణ్యలను వెలికితీయాలన్నారు. ప్రతి జూనియర్ కళాశాలలోనూ జూనియర్ లెక్చరర్ల వారీగా అడ్మిషన్ల లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని పూర్తిచేయాలని సూచించారు. దీనికిగాను అధ్యాపకులు ముందుగానే 90రోజుల కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొని, తదనుగుణంగా బోధించాలని సూచించారు. కళాశాలల్లో యోగా, ధ్యానం, వ్యక్తిత్వ వికాసం, క్రీడలకు ప్రత్యేక తరగతులను నిర్వహించాలని అన్నారు. కళాశాలలో అడ్మిషన్ల సంఖ్యను పెంచాలని నాణ్యమైన బోధనను అందించాలని అధ్యాపకులకు సూచించారు. అనంతరం జనగామ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ప్రవేశాల కోసం రూపొందించిన ప్రచార కరపత్రాలను ప్రిన్సిపాల్ కళాశాల సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నామని పావని కుమారి మాట్లాడుతూ ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య, బోర్డు పరిశీలకుల ఆదేశాలు పాటిస్తూ ఈ సంవత్సరం అడ్మిషన్స్ పెంచడంతో పాటు విద్యార్థులలో అన్ని రకాలుగా దాగిన నైపుణ్యాలను వెలికి తీయాలని అధ్యాపకులకు సూచించారు.

# మూసి కాలువపై కల్వర్టు ను త్వరగా పూర్తి చేయాలి

### వలిగొండ బిజెపి నేతల డిమాండ్



**వలిగొండ, జూన్ 13(నిఘా న్యూస్):** అసంపూర్తి చేసిన భీమ లింగం కాల్వ వలిగొండ, సుంకిశాల గ్రామాల మధ్యన రోడ్డుకు అడ్డంగా తవ్వకాలు జరిపి రైతులు పంటలు వేసుకునే సమయం వచ్చిన ఇంతవరకు కల్వర్టు పనులు పూర్తి చేయక పోవడం పట్ల వలిగొండ బిజెపి అభ్యంతరం వ్యక్తపరిచింది.బీజేపీ వలిగొండ మండల అధ్యక్షుడు బోల్ల సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మూసి నీటిని విడుదల చేయకుండా రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నందున తవ్వకాలు జరిపిన కల్వర్టు పనులు వెంటనే పూర్తి చేసి రైతులకు నీరు అందించాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులను ఫోన్ ద్వారా, వ్యక్తిగతంగా పనులు జరిగే ప్రదేశానికి పిలిపించి , పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ డిమాండ్ చేశారు. అందుకు అధికారులు వారం రోజుల్లో పనులు పూర్తి చేసి నీటిని అందిస్తామని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొప్పుల యాది రెడ్డి, రాచకొండ కృష్ణ, బందారపు రాములు, కందుల తానేష, మంద నరసింహ, బొడిగె ఆనంద్, పాక పుల్లయ్య, మైసొల్ల రామ నర్సు, వలిగొండ మాజీ ఉపసర్పంచ్ మైసొల్ల మచ్చగిరి ఎలిమినేటి వెంకటేశం, బిజెపి వలిగొండ మండల నాయకులు లోడే లింగస్వామి గౌడ్, గంగాధరీ దయాకర్, పిన్నింటి నరేందర్ రెడ్డి, మందుల నాగరాజు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కొత్త రామచంద్రం, మందడి రంజిత్ రెడ్డి, బుంగమట్ల మహేష్, ఆవుల శీను, ఫోలు నాగయ్య, మీసాల స్వామి, ఎర్రబోలు జంగయ్య, రావుల పద్మా రెడ్డి, సోల్పురం జనార్దన్ రెడ్డి, అంబటి సైదులు రెడ్డి , పిట్టల రాజు ,వివిధ గ్రామాల రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

### అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే తలసాని



**సికింద్రాబాద్, జూన్ 13 (నిఘా న్యూస్):** బేగంపేట డివిజన్ లో పర్యటించిన ఎమ్మెల్యే తెలసాని 76లక్షల విలువైన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్విమ్మింగ్ పూల్ లో 48 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న షెడ్డు నిర్మాణం, ఫ్లోరింగ్, పెయింటింగ్ తదితర అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. అనంతరం పాటిగడ్డ పార్క్ వద్ద19.50 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న పార్క్ కు గేట్ ఏర్పాటు టాయిలెట్స్ నిర్మాణం, ఫ్లోరింగ్ పనులకు శంకుస్థాపన అదేవిధంగా వికార్ నగర్లో 8.50 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాటిగడ్డ పార్క్ లో కరాటే నేర్చు కునేందుకు వచ్చే విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని వారికి కనీస సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.వికార్ నగర్ లోని కొన్ని ప్రాంతాలలో డ్రైనేజీ లైన్ పనులు పూర్తి చేయడం జరిగిందని, రోడ్ల నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ టి.మహేశ్వరి, మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, డీసీ డాకు నాయక్, ఈ ఈ సుబ్రహ్మణ్యం, వాటర్ వర్క్స్ డిజిఎం ఆశిష్, శానిటేషన్ డి ఈ వెంకటేష్, ఎలెక్ట్రికల్ ఏ డి ఈ శివ దుర్గాప్రసాద్, కిషోర్,బి ఆర్ ఎస్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరికృష్ణ, నాయకులు శ్రీహరి, నరేందర్, శేఖర్, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ మున్సిపల్ కమిషనర్ గా చాహాత్ బాజ్ పాయి



**వరంగల్, జూన్ 13 (నిఘా న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ గా చాహత్ బాజ్ పాయ్ నీ ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఆమె శుక్రవారం బల్దియా ప్రదాన కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి అందరి సహకారంతో బల్దియా సేవలు మరింత ముందుకు తీసుకు వెళ్తా నన్నారు. ఈ సందర్భంగా పలువురు కార్పొరేటర్లు, అధికారులు, ఉద్యోగులు నూతన కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపారు. వరంగల్ కమిషనర్ గా పనిచేసిన అశ్వని తానాజీ వాకడే ను కరీంనగర్ స్థానిక సంస్థల జాయింట్ కలెక్టర్ గా బదిలీ చేసారు.

## ధర్మాచరణతోనే సమాజ అభ్యుదయం






**ఎమ్మిగనూరు, జూన్ 13 (నిఘా న్యూస్):** వ్యక్తి వికాసము సమాజం మీదను, సమాజాభ్యుదయము వ్యక్తి మీదను పరస్పరం ఆధారపడి ఉన్నందున ప్రతి వ్యక్తి ధర్మాన్ని ఆచరించవలెనని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు మండలం, చల్ల కూలూరు గ్రామంలోని శివాలయం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా శుక్రవారం గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. గత మూడు రోజులుగా సి. తులశమ్మ చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజనలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూలింటి శాంతమ్మ, యం.మాధవ స్వామి, మాజీ సర్పంచ్ లక్ష్మన్న, భజన మండలి అధ్యక్షులు నల్లన్న, హార్మోనిస్టు నారాయణదాసు, బి.నర్సప్ప, పెద్దయ్య స్వామి, అర్చకులు రామాంజనేయులు, రాముడు, జయ రాముడు, దామోదర్ నాయుడు, మహేశ్, వీరేశ్, కొండన్నతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అబ్దుల్లాపూర్ సబ్ స్టేషన్‌లో విద్యుత్ మరమ్మత్తులు



**లోకేశ్వరం, జూన్ 13 (నిఘా న్యూస్):** మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో గల సబ్ స్టేషన్‌లో ఇటీవల కురిసిన వర్షానికి సబ్ స్టేషన్ లో పలు సమస్యలు ఏర్పడడంతో శుక్రవారం విద్యుత్ అధికారులు డిఈఈ ఎంఆర్‌టీ కన్స్ట్రక్షన్ హరిచంద్ర రఘు.అజయ్. సందీప్ ఎంఆర్‌టీ వచ్చి మరమ్మతులు నిర్వహించారు. వర్షాకాలం ప్రజలకు కరెంటు ఇబ్బంది లేకుండా ఇవ్వాలని మరమ్మత్తులు చేయించారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ సాయిబాబా, పట్ట సాయిలు, విద్యుత్ ఆపరేటర్లు తదితరులు ఉన్నారు.

## చెట్టుకు ఉరేసుకొని యువకుడి మృతి



**మనోహరాబాద్, జూన్ 13 (నిఘా న్యూస్):** మనోహరాబాద్ మండలంలోని వెంకటాపూర్ అగ్రహారం గ్రామానికి చెందిన చిన్నబత్తుల ఆంజనేయులు (35) వారి పొలం సమీపంలో వేపచెట్టుకు ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఆంజనేయులు తన వ్యవసాయ పొలం వద్దకు ఈనెల 12న పొలం పనులు చేసుకుని సాయంత్రం బర్ల పాలు తీసుకొని వస్తానని చెప్పివెళ్లి తిరిగి రాలేదని తన భార్య పలుమార్లు ఫోన్ చేయగా లిఫ్ట్ చేయడం లేదని అనుమానం వచ్చి నేను నా కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా వేప చెట్టుకు ఉరివేసుకొని ఉన్నాడని మృతుని భార్య నవనీత పేర్కొంది. నా భర్త మరణంపై కాస్త అనుమానం ఉన్నదని పూర్తి వివరాలను సేకరించ వలసిందిగా మనోహరాబాద్ ఎస్సైకి రాత పూర్వకంగా ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని పూర్తి వివరాల కోసం విచారణ చేపడుతామని ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపారు.

## వాకిటి శ్రీహరిని కలిసిన బండ ప్రకాష్



**కరీంనగర్, జూన్ 13 (నిఘా న్యూస్):** మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర శాసనమండలి ఉపాధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు బండ ప్రకాష్, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం ముదిరాజ్, బల్ల సత్తయ్య ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు వెలగపూడి గోపాల్ తదితరులు ఉన్నారు.

## కొన్యాల ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాసం



**హత్నూర, జూన్ 13 (నిఘా న్యూస్):** బడి బాట కార్యక్రమంలో భాగంగా నూతన విద్యార్థులచే ఘనంగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమాదేవి హాజరైనారు. వారు మాట్లాడు తూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి మేమందరం ముందుండి అక్షర జ్ఞానాన్ని ఇవ్వడానికి సిద్ధముగా ఉన్నామని, అలాగే బడి వయసు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చదవాలని తల్లిదండ్రులకు కోరారు. 10మంది ఒకటవ తరగతి విద్యార్థులచే అక్షరాభ్యాసం చేయడం జరిగింది. విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, యూనిఫామ్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, ఎస్ఎంసి చైర్మన్ ప్రవీణ్ గౌడ్, ఉపాధ్యాయులు మేరీ, మంజుల, లక్ష్మి, సుమలత, రవీందర్, ప్రభాకర్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన బిఆర్ఎస్ నేతలు



**కారేపల్లి, జూన్ 13 (నిఘా న్యూస్):** కేసీఆర్ ఫామ్ హౌస్‌లో జారి పడి కాలుకు గాయమైన ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం పరామర్శించారు. హైదరబాద్ యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఎమ్మెల్సీ తాతా మధుసూధన్‌తో కలిసి బీఆర్ఎస్ నాయకులు బెల్లం వేణుగోపాల్, ముత్యాల వెంకటప్పారావు, ఉన్నం బ్రహ్మయ్యలు పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాస్పిటల్ వచ్చారు. కేటీఆర్‌ను ఖమ్మం బీఆర్ఎస్ నాయకులు కలిశారు. ప్రజాసమస్యలపై పోరాడాలని, కాంగ్రెస్ అసమర్థత పాలనపై ప్రజలకు వివరించాలని నాయకులను కేటీఆర్ ఆదేశించినట్లు నాయకులు తెలిపారు.

## అసత్య ప్రచారాలు చేసే వారికి జైలు తప్పదు



**లోకేశ్వరం, జూన్ 13 (నిఘా న్యూస్):** సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని లోకేశ్వరం, మండల ఎస్సై జి.అశోక్ అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియాలో వచ్చే ప్రతిదీ నిజం కాకపోవచ్చని, దాన్ని షేర్ చేసే ముందు వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. ఒకరిని కించపరిచే విధంగా, విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు చేయవద్దని ఆమె సూచించారు. అసత్య ప్రచారాలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు.

## శీరమణ థియేటర్ యజమాని మృతి



**అంబర్‌పేట, జూన్ 13(నిఘా న్యూస్):** అంబర్‌పేట శ్రీరమణ థియేటర్ల అధినేత జిన్నారం ఈశ్వర్ రెడ్డి(92) శుక్రవారం మృతి చెందారు. మధ్యాహ్నం గుండెపోటుతో చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. 1980 లో శ్రీరమణ 70ఎంఎం, 1995లో శ్రీ రమణ 35ఎం ఎం థియేటర్లను ఆయన నిర్మించారు. ఎ1 కాంట్రాక్టర్‌గా ఆయన ప్రసిద్ధిగాంచారు. ఈశ్వర్ రెడ్డి మృతి పట్ల పలువురు శ్రద్ధాంజలి ఘటించి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఫైర్ మాక్ డ్రిల్



నరసరావుపేట జూన్ 13 (నిఘా న్యూస్) నరసరావుపేట మండలంలోనీ కేసానుపల్లి పంచాయతీ పరిధిలోని ఐగ్రో పాఠశాలలో శుక్రవారం పల్నాడు జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఫైర్ మాక్ డ్రిల్ విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా నరసరావుపేట అగ్నిమాపక కేంద్రం స్టేషన్ ఫైర్ ఆఫీసర్ యం.వి.సుబ్బారావు మాట్లాడుతూ ఈ డ్రిల్ నిర్వహణ లక్ష్యం విద్యార్థులు ఉపాధ్యాయులకు అగ్ని ప్రమాదాల సమయంలో అనుసరించవలసిన జాగ్రత్తలు, సహాయ చర్యలు, అపాయ సమయంలో తొందరగా, చురుకుగా స్పందించాల్సిన ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఫైర్ స్టేషన్ సిబ్బంది అగ్నిమాపక పరికరాల వినియోగం, ఎమర్జెన్సీ సమయంలో భద్రతా చర్యలు, ఖాళీ చేయు ప్రక్రియను ప్రదర్శించారు. ప్రజల భద్రతే మా ప్రధాన కర్తవ్యం. ప్రజల్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగించేందుకు అగ్నిమాపక శాఖ ఇటువంటి కార్యక్రమాలను కొనసాగిస్తుందనీ, పల్నాడు జిల్లా నరసరావుపేట అగ్నిమాపక కేంద్రం, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ యం.వి.సుబ్బారావు తెలిపారు. అలాగే పాఠశాల చైర్మన్ పల్లబోతుల వెంకట్ మాట్లాడుతూ తమ పాఠశాలలో అగ్నిమాపక కేంద్రం వారు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది అందరూ హాజరై అగ్ని మాపక సిబ్బంది వారు ఇచ్చే సలహాలు, సూచనలను ఆలకించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దివి శేష సాయి, వైస్ ప్రిన్సిపాల్ యెండ్లూరి చంద్రబాబు, అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది విశ్వనాథ్, సాయిబాబా,సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఔషాపురంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు





**ఘట్‌కేసర్, జూన్ 13 (నిఘా న్యూస్):** రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు వచ్చారని డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ బలరాం అన్నారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఔషపూర్ అంకుషాపూర్ గ్రామాలలో రైతులకు సాగుపై అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు సాగు చేసే విషయంలో కొన్ని ముఖ్య సూచనలను చేశారు. రైతులు సాగు చేసే పద్ధతిలో ఖర్చులను తగ్గించుకునే అవగాహన కల్పించారు. యూరియా వాడకము ఎలా తగ్గించుకోవాలో సూచించారు. రైతులు వరి బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని అన్నారు. కూరగాయలు ఎక్కువగా సాగు చేయాలని సూచించారు. పంటలలో అధిక దిగుబడుల కోసం నాణ్యమైన విత్తనాలు అవసరమని అన్నారు. విత్తనాలు కొని రసీదును తప్పనిసరిగా తీసుకొని భద్రపరచాలని తెలిపారు. చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ, పి జె టి సి యు శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీనివాసు, డాక్టర్ సుధారాణి, డాక్టర్ నరేందర్ రెడ్డి, సురేష్, మండల వ్యవసాయ అధికారిని లావణ్య, ఏఈఓ జగదీశ్వర్, రైతులు గోపాల్ రెడ్డి, బుచ్చిరెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాసరెడ్డి, మల్లేష్, డొంకని బిక్షపతి గౌడ్, మచ్చేందర్ రెడ్డి, పోచిరెడ్డి, లక్ష్మారెడ్డి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాభ్యాసం చేయించడం పూర్వజన్మ సుకృతం

### షాద్‌నగర్ మాజీ కౌన్సిలర్ సరిత



**షాద్‌నగర్, జూన్ 13 (నిఘా న్యూస్):** విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు సాధ్యమవుతుందని, నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని షాద్నగర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నడి కూడ సరిత యాదవ్ అన్నారు. షాద్నగర్ మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు రతన్ కాలనీలోని పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్ ఏర్పాటు చేసిన విద్యార్థులకు అక్షరాభ్యాసం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక మాజీ కౌన్సిలర్ నడి కూడ సరిత యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు చెందిన బాల బాలికలకు అక్షరాభ్యాసం చేయించడం సంతోషంగా ఉందని, పూర్వజన్మ సుకృతమని అన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని తమ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకొచ్చి, భవిష్యత్తులో గొప్పగా బతకాలని ఆమె ఆకాంక్షించారు. అక్షరాభ్యాస కార్యక్రమం పండుగ వాతావరణం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో, ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు మెరుగయ్యాయని నడికుడ సరిత యాదగిరి యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ సార్, అంజు బై టీచర్, సమంత టీచర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం



**ముషీరాబాద్, జూన్ 13 (నిఘా న్యూస్):** విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా గాంధీనగర్ డివిజన్, జవహర్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా చేరిన పిల్లలకు శుక్రవారం డివిజన్ కార్పొరేటర్ పావని సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్ కుమార్ తో కలిసి పిల్లలకు నూతన పలక బలపంతో పిల్లల చేత అక్షరాలను దిద్దించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పావని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన ఎంతో మంది ఉన్నతమైన స్థానాలలో వున్నారు. శుక్రవారం జవహర్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా చేరిన పిల్లలు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధనతో భవిష్యత్తులో గొప్ప విద్య వేత్తలుగా తప్పక ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అన్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి స్థానిక కార్పొరేటర్ గా తమవంతు సహాయ సహకారాలు అందించేందుకు ముందుంటామని తెలియచేస్తూ, విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దేవ దాస్, టీచర్లు మేరిబా, శోభారాణి, సునీత, సౌజన్య ప్రవళిక, బీజేపీ నేతలు శ్రీకాంత్, సాయి కుమార్, జ్ఞానేశ్వర్, నీరజ్ తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలలో సెల్‌పోన్లు నిషేధం

### జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నోముల విజయ కుమారి



**కారేపల్లి, జూన్ 13(నిఘా న్యూస్):** కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమిష్టి కృషితో ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించటం జరిగిందని ప్రిన్సిపాల్ నోముల విజయకుమారి అన్నారు. శుక్రవారం కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇంటర్ లో ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నతాధికారుల మన్నలను పొందామన్నారు. ఈ ఏడాది విద్యా సంవత్సరంలో ఇప్పటి వరకు నూతనంగా 123 ప్రవేశాలతో జిల్లాలో ప్రథమ స్థానంలో ఉన్నామన్నారు. 200 ప్రవేశాల లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కళాశాలలో సెల్ ఫోన్ నిషేధం, సమయాపాలన, డ్రస్ కోడ్, క్రమశిక్షణతో విద్యా బోధన చేస్తున్నామన్నారు. కశాశాలలో విద్యార్థులకు సివిల్, గ్రూప్స్ వంటి కాంపిటేటీవ్ పరీక్షలకు శిక్షణ ఇవ్వటం, మెటీరియ్ పంపిణి చేయటం జరుగుతుందన్నారు. వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ చొరవతో సింగరేణి యాజమాన్యం కళాశాల అభివఅద్ధి రూ.30 లక్షల మంజూరు చేయటం జరిగిందన్నారు. ఈ నిధులతో తరగతి గదుల మరమ్మతులు నిర్వహించటం జరుగుతుందన్నారు. కళాశాల అభివృద్ధికి గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు దుర్గాప్రసాద్, అనిత, సురేష్, సుధమ్మ, వనిత తదితరులు పాల్గొన్నారు.



రాంనగర్ డివిజన్ కార్పొరేటర్ రవి చారి న్యూ అచ్చయ్య నగర్లో పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీ వాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ తాగునీటి సమస్య డ్రైనేజీ సమస్య ఉందని, సమస్యలు త్వరగా పరిష్కరిస్తానని బస్తివాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బాబు గౌడ్,నెహ్రూ, రాకేష్ ,బస్తివాసులు పాల్గొన్నారు.

- ముషీరాబాద్, జూన్ 13 (నిఘా న్యూస్):

## సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా ప్రావీణ్య బాధ్యతలు



**సంగారెడ్డి, జూన్ 13(నిఘా న్యూస్):** సంగారెడ్డి ఐబి గెస్ట్ హౌస్‌కి చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య గారికి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్‌డిఓ రవీంధర్ రెడ్డి మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో నూతన జిల్లా కలెక్టర్‌గా పి.ప్రావీణ్య, ఐఏఎస్, శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. 2016బ్యాచ్ ఐఏఎస్ అధికారైన పి.ప్రావీణ్య గతంలో హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా, అలాగే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా, జీ ఎచ్ ఎం సి అదనపు కమిషనర్‌గా అనేక పరిపాలనాత్మక బాధ్యతలు నిర్వహించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**బెల్లంకొండ, జూన్ 13 (నిఘా న్యూస్):** మండలంలోని బెల్లంకొండ పాపయపాలెం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలలో నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని మండల విద్యుత్ శాఖ అధికారి డి.పవన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 33 కె.వి,11 కె.వి,లైన్లు మరమత్తుల కొరకు విద్యుత్ నిలుపుదలను చేపడుతున్నట్లు వారి పేర్కొన్నారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంట వరకు సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు ఇది గ్రహించి శాఖ అధికారులకు సిబ్బందికి సహకరించాలని కోరారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

### ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి



**తాండూరు, జూన్ 13 (నిఘా న్యూస్):** అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి ప్రజలకు భరోసా కల్పించారు. బషీరాబాద్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి. రాష్ట్ర బిసి ఫైనాన్స్ కమిషన్ సభ్యులు ఏం రమేష్ మహారాజ్, సొసైటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవ రెడ్డితో వెంకటేష్ మహారాజ్‌తో కలిసి ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారికి ఇండ్లు మంజూరు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన వారందరికీ విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం లోనే నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడం జరుగు తుందని అన్నారు. దీంతోపాటు మండలాల అభివృద్ధి, గ్రామాల అభివృద్ధి కొనసాగుతుందని వివరించారు. రహదారుల నిర్మాణం పనులు త్వరలో పూర్తి అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి విజయకుమార్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని ఈటలకు విజ్ఞప్తి

### నేరేడ్మెట్ కార్పొరేటర్ మీనా రెడ్డి



**మల్కాజిగిరి, జూన్13 (నిఘా న్యూస్):** నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని అమ్ముగూడలో ఉన్న ప్రభుత్వ భూమిలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి కోరారు. శుక్రవారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లా డుతూ మల్కాజిగిరి నియోజకవర్గంలో ఇంత వరకు ఎక్కడా స్పోర్ట్స్ కాంప్లెక్స్ లేదని, అమ్ము గూడలో దానిని ఏర్పాటు చేస్తే యువతకు ఎంతో ఉప యోగకరంగా ఉంటుందన్నారు. తన వినతికి ఎంపీ ఈటల రాజేందర్ సానుకూలంగా స్పందించి, వెంటనే కలెక్టర్‌తో చర్చించి తగు చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి బీజేపీ సీనియర్ నాయకు డు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, మల్లిక,శ్యామ్, అకారం సాయి తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం పిల్లలకు వరం

### మండల బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు



**బెల్లంకొండ, జూన్ 13 (నిఘా న్యూస్):** కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీలో భాగంగా తల్లికి వందనం పథకం కింద శుక్రవారం డబ్బులు జమ చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబుకి, పవన్ కళ్యాణ్, భాష్యం ప్రవీణ్ కి మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారం ఆధ్వర్యంలో పిల్లలు తల్లులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేసిన కూటమి ప్రభుత్వానికి విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు చెబుతున్నారు. 2025-26 విద్యాసంవత్సరానికిగానూ కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకాన్ని అమలు చేసింది. అర్హులైన విద్యార్థుల తల్లుల ఖాతాలో డబ్బులు జమ చేసింది. పథకం అమలు కావడంపై విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఓర్చు రాంబాబు తమ్మిశెట్టి వెంకటగిరి మణికంఠ, నితీష్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగవ వార్డులో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ



**మేడ్చల్, జూన్ 13(నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డ్ కిష్టాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ పథకం ఇండ్ల లబ్దిదారుల ఇంటి నిర్మాణమునకు భూమి పూజ కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్ కమిటీ సభ్యులు సి ఎ నవీన్ రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు రూ.5లక్షలు అందించి సొంత ఇల్లు నిర్మించుకునే అవకాశాన్ని కల్పించడం, ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తొంట యాదయ్య మాట్లాడుతూ ప్రజా ప్రతినిధుల చొరవతో త్వరలో వార్డులో సిసి రోడ్ల నిర్మాణం కూడా చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, హౌసింగ్ ఏఈ సుభాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్,నాగార్జున్ రెడ్డి,ప్రభాకర్,నవీన్,మహేష్, రాజు, నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే



**పెబ్బేరు, జూన్13 (నిఘా న్యూస్):** ప్రజా ప్రభుత్వంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిందంటే మాట తప్పకుండా నిలబెట్టుకుంటుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇల్లు పేదలకు అందిస్తున్నామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన తర్వాత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగులు అందజేశారు.గత బిఆర్ఎస్ పాలనలో మాట ఇచ్చి పేద ప్రజలను మోసం చేశారని, ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలనలో ఇల్లు లేని పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం పేద ప్రజల కళ్ళల్లో సంతోషం చూస్తున్నానని వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆటో డ్రైవర్ల పొట్ట గొడుతున్న ప్రైవేట్ పాఠశాలలు


**పాఠశాల బస్సుల్లోనే ఎక్కాలని విద్యార్థులకు ఆదేశం**

**ఎమ్మెల్యే ఫిర్యాదు చేసిన ఆటో డ్రైవర్లు**



సైనిక్‌పురి, జూన్ 13(నిఘా న్యూస్): సైనిక్ పురిలోని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని స్నేహ మిత్ర డ్రైవర్ అసోసియేషన్ ప్రతినిధులు కలిశారు. నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో గత 17సంవత్సరాల నుండి ప్రవేటు ట్రాన్స్పోర్ట్ ఆటో, వ్యాన్లు నడుపుతున్నామని ఈ సంవత్సరం నుండి బస్సులలో వ్యాన్లలో పిల్లలను ఆటో, వ్యాన్‌లో ఎక్కవద్దని మా బస్సు లోనే రావాలని స్కూల్ యాజమాన్యం ఒత్తిడి తెస్తున్నారని మాకు బ్రతకడానికి వేరే దారి లేదని వారు ఎమ్మెల్యే కి వినతి పత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యంతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్, ఆటో వ్యాన్ డ్రైవర్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కారేపల్లిలో విద్యుత్ సరఫరా నిలివేత



**కారేపల్లి, జూన్ 13( నిఘా న్యూస్):** కారేపల్లి క్రాస్ రోడ్‌లోని 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో కారేపల్లి టౌన్ ఫీడర్ లైన్ మరమ్మత్తుల దృష్ట్యా శనివారం కారేపల్లి, రామలింగాలపల్లి ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి తెలిపారు. విద్యుత్ వెంట్ చెట్టు కొమ్మలు నరకటం, లైన్ రిపేరు పనులను చేయటం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 12 తర్వాత విద్యుత్ సరఫరాను పునరుద్ధించటం జరుగుతందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

# కరీంనగర్ పోలీసుల ఉక్కుపాదం



## రెండు దొంగల ముఠాల అరెస్ట్ విలువైన ఆస్తుల స్వాధీనం

**కరీంనగర్, జూన్ 13 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లాలో దొంగలు, మోసగాళ్లకు గట్టి షాక్ ఇచ్చింది పోలీస్ శాఖ. రెండు వేర్వేరు కేసుల్లో నిందితులను అరెస్ట్ చేసి దాదాపు రూ. 25 లక్షల విలువైన బంగారం, నగదు, వాహనాలు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే గంగాధర మండలం వెంకటయ్యపల్లి గ్రామంలోని ఓ ఇంటిలో ఈ నెల 8న జరిగిన దొంగతనంలో రూ. 3.75 లక్షల విలువైన 33 తులాల బంగారు ఆభరణాలు, 25 తులాల వెండి, 25 వేల రూపాయల నగదు చోరీకి గురయ్యాయి. ఫిర్యాదు అందిన వెంటనే కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు కరీంనగర్ రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ ఆధ్వర్యంలో కేసు దర్యాప్తును వేగవంతం చేసిన రూరల్ పోలీసులు, క్లూస్ టీం, సీసీఎస్, డాగ్ స్క్వాడ్ సహకారంతో నిందితులను గుర్తించి రాజన్న సిరిసిల్లకు చెందిన గాజుల హేమంత్ (19), కొమ్ము నవీన్ (20)లను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 20 తులాల బంగారం, 25 తులాల వెండి, దొంగిలించిన బైక్, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నట్టు తెలిపారు.

రెండో ఘటనలో పూజల పేరుతో అమాయకులను మోసం చేస్తున్న ముఠాను రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కొత్తపల్లి పరిధిలోని శ్రీరాములపల్లికి చెందిన గజ్జి ప్రవీణ్ అనే యువకుడిని లక్షల రూపాయల మోసానికి గురి చేసిన ఐదుగురు నిందితులు చంద్రగిరి గ్రామానికి చెందిన ఈర్నాల రాజు, అగ్రహారం గ్రామానికి చెందిన మిరియాల దుర్గయ్య, చీర్లవంచ గ్రామానికి చెందిన పెనుగొండ రాజు, చల్లా అజయ్, ఈర్నాల సతీష్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి రూ. 15.30 లక్షల నగదు, 7 తులాల బంగారం, 3 కార్లు (క్రెటా, బాలెనో, తార్), 7 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏసిపి శుభం ప్రకాష్ మాట్లాడుతూ ఇలాంటి మోసాలకు ఎవరూ గురికావొద్దని, పూజలు చేస్తామంటూ వేషాలు వేసుకొని తిరిగే నకిలీ స్వాముల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మూఢనమ్మకాలను వీడాలని సూచించారు. ఇటువంటి స్వామివేషంలో మోసపోయిన ఇంకా ఎవరైనా బాధితులు ఉంటే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ రెండు కేసులలో నిందితులను పట్టుకొని ప్రజల ఆస్తులను రక్షించడంలో కృషి చేసిన రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్, రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి, చొప్పదండి సిఐ ప్రదీప్, కొత్తపల్లి ఎస్సై సాంబమూర్తి, కరీంనగర్ రూరల్ ఎస్సై లక్ష్మారెడ్డి, క్లూస్ టీం ఇన్స్పెక్టర్ రాజు, గంగాధర ఎస్సై వంశీకృష్ణ, సిసిఎస్ ఎస్ఐ నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ సురేంద్ర పాల్, కానిస్టేబుళ్లు రవీందర్, అవినాష్, సాయి, సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్ కానిస్టేబుల్ ప్రదీప్ లను పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అభినందించారు.

# అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలి

## వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు సంజయ్

**హైదరాబాద్,జూన్13(నిఘా న్యూస్):** తెలంగాణలో జర్నలిస్టుల అక్రిడేషన్ల విధివిధానాలను వెంటనే ప్రకటించి, అర్హులైన వారందరికీ వీలైనంత త్వరగా కార్డులు ఇవ్వాలని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ డిమాండ్ చేశారు. అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఏడాది నుంచి ఈ అంశాన్ని తేల్చకపోవడం సమంజసం కాదన్నారు. తెలంగాణ పర్యటనలో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు– చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పటిష్ఠమైన ఇన్సూరెన్స్, ఆసుపత్రులలో ఉచిత చికిత్స, ఆరోగ్య కార్డులు తదితర అంశాలతో పాటు– తెలంగాణ పాత్రికేయుల సమస్యలపై ముఖ్యమంత్రిని కలిసి త్వరలో వినతిపత్రం ఇవ్వనున్నట్లు– సంజయ్ పేర్కొన్నారు. రైళ్లు, విమానాల టికెట్లలో జర్నలిస్టులకు రాయితీ ఇవ్వాలని, టోల్ ఛార్జీలను పూర్తిగా రద్దు చేయాలని తాము పోరాడుతున్నట్లు తెలిపారు. సెప్టెంబరులో ఢిల్లీలో భారీ ర్యాలీ నిర్వహించి, ఈ అంశాలను ప్రధాని నరేంద్ర మోదీకి విన్నవిస్తామని చెప్పారు. జర్నలిజం ప్రింట్ మీడియా నుంచి మొదలై వివిధ రూపాలకు విస్తరించినందున పాత చట్టాలను సవరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ ప్రక్రియలో పాత్రికేయులకూ భాగస్వామ్యం కల్పించాలని కోరారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, గెజిటెడ్ అధికారులకు కల్పించే సౌకర్యాలను జర్నలిస్టులకు వర్తింపజేయాలన్నారు. ప్రస్తుతం దేశంలోని 16 రాష్ట్రాల్లో తమ పాత్రికేయుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని, దేశంలోని అన్ని రాష్ట్రాల్లో తమ సభ్యులు ఉన్నారని సంజయ్ ఉపాధ్యాయ తెలిపారు. జాతీయ స్థాయిలో బీఎంఎస్‌కు అనుబంధంగా పనిచేస్తున్నామని, త్వరలో నేపాల్‌కు కూడా విస్తరించబోతున్నట్లు– వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూజేఐ రాష్ట్ర అధ్యక్షుడు రాణా ప్రతాప్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అనిల్ దేశాయ్, సిద్ధిరెడ్డి శ్రీనివాసరెడ్డి , కార్యదర్శి క్రాంతి, హైదరాబాద్ సిటీ– అధ్యక్షుడు బాలకృష్ణ పాల్గొన్నారు. జాతీయ విద్యా విధానం–2020, మీడియా పాత్ర అనే అంశంపై డబ్ల్యూజేఐ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఉస్మానియా యూనివర్సిటీలో జాతీయ సెమినార్ నిర్వహించనున్నట్లు– డబ్ల్యూజేఐ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నందనం కృపాకర్ తెలిపారు. సాయంత్రం 5 గంటలకు ఉత్తమ జర్నలిస్టులకు పురస్కార ప్రదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు– చెప్పారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

# సామ్యా తండాలో ముత్యాలమ్మ తల్లి విగ్రహా ప్రతిష్ట



**కారేపల్లి, జూన్ 13( నిఘా న్యూస్):** కారేపల్లి మండలం సామ్యాతండాలో ముత్యాలమ్మతల్లి ప్రతిష్ట వార్షికోత్సవ సందర్భంగా శుక్రవారం ఆలయ చైర్మన్ దారావత్ కళ్యాణ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ముత్యాలతల్లికి బోనాల సమర్పించారు. బోనాల సందర్భంగా డప్పువాయిద్యాలు, డీజే సౌండ్‌తో నృత్యాలు చేస్తూ బోనాల ఊరేగింపు జరిపారు. గ్రామదేవతల్కైన బద్రాయి, ముత్యాలమ్మ తల్లులకు అభిషేకాలు నిర్వహించి బోనాలను సమర్పించారు. ఈసందర్భంగా ముత్యాలమ్మతల్లి ఆలయ నిర్మాణానికి రూ. లక్ష సాయం అందించిన దాతలు గుగులోత్ అనిల్ – లక్ష్మిస్వరూప దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ దారావత్ కళ్యాణ్, కోశాధికారి రాంబాబు , వైస్ చైర్మన్ లావుడియా నాగేష్, గుగులోత్ రాజేష్, వాంకుడోత్ మహేష్ ,లకావత్ బన్సీలాల్, గుగులోత్ కిరణ్ కుమార్, గుగులోత్ సంతోష్ గ్రామ పెద్దలు బానోతు రాందాస్, గుగులోతు బిక్కులాల్, వాంకుడోత్ బాబా, పీక్లా, భూక్య లాలూ, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ తల్లి ఆలయంలో బోరు బావి ప్రారంభం



**కారేపల్లి, జూన్ 13(నిఘా న్యూస్):** కారేపల్లి మండలం రూప్లాతండా ముత్యాలమ్మ తల్లి ఆలయం వద్ద వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చొరవతో శుక్రవారం బోరు నిర్మాణం చేశారు. ఆలయం వద్ద చేతిపంపు (బోర్) లేక పోవడంతో భక్తులు ఇబ్బంది పడతారని గ్రామస్తులు వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ దఅష్టికి తేవటంతో స్పందించిన ఎమ్మెల్యే బోరు నిర్మాణానికి మండల అధికారులను ఆదేశించారు. బోరు నిర్మాణానికి రూప్లాతండాకు చెందిన భూక్యా రాందాస్ అనే రైతు తన తండ్రి భూక్యా చంద్యా జ్ఞాపకార్థం ఆర్థిక సాయం అందించగా అధికారులు బోరుకు సంబంధించిన మెటీరియల్ అందజేశారు. బోరు నిర్మాణానికి సహకరించిన వైరాఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్‌తో పాటు రైతు బానోత్ రాందాస్ లకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్యా రాందాస్, భూక్యా రాంబాబు, నూనావత్ వస్రాం, భూక్యా బాలు, కున్సోత్ సక్రు,నూనావత్ చంద్రు, భూక్యా లక్ష్మణ్, గుగులోత్ వీరన్న, భూక్యా వాల్యా, నూనావత్ సంతు, భూక్యా మోహన్, నునావత్ గన్యా తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత తోనే ఆరోగ్యం

**కమిషనర్ బలరాం నాయక్**



**కొడంగల్, జూన్ 13 (నిఘా న్యూస్):** వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు ఇంటి చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యంగా ఉంటామని కమిషనర్ బలరాం నాయక్, కొడంగల్ సబ్ యూనిట్ అధికారి ఎస్. పకీరప్ప వెల్లడించారు. వందరోజుల స్వచ్ఛత కార్యక్రమం అనుసరించి, మలేరియా మాసోత్సవాలు పురస్కరించుకొని మున్సిపల్ సిబ్బంది, వైద్య సిబ్బంది సమన్వయంతో కోడంగల్ మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్ కాలనీలో ఇంటింటి సర్దదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, కొడంగల్ సబ్ యూనిట్ అధికారి ఎస్.పకీరప్ప హాజరై పైన సూచించిన కార్యక్రమాలను పురస్కరించుకుని మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు రాకుండా ఉండాలంటే పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఆరోగ్యం అనుసరించి ప్రజలకు వివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎం. ఎల్. హెచ్. పి నిఖిత, ఆరోగ్య కార్యకర్త మణెమ్మ, ఆశా కార్యకర్తలు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తూప్రాన్‌లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



**తూప్రాన్, జూన్ 13 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వందరోజుల పారిశుధ్య ప్రణాళికను తూప్రాన్ మున్సిపల్ లో ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి పర్యవేక్షణలో పారిశుద్ధ్య పనులు చురుకుగా జరుగుతున్నాయి. మున్సిపల్ ప్రాంతాలను, నివాస యోగ్యమైన, స్థిరమైన, పర్యావరణ, అనుకూలత నగరాలుగా అభివృద్ధి చేసే కోణంలో ఒక్క అడుగు మార్పు కొరకు అనే నినాదంతో, జూన్ 2 నుండి సెప్టెంబర్ 10 వరకు 100 రోజుల ప్రత్యేక పారిశుధ్య, వివిధ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వ హిస్తున్నారు, తూప్రాన్ పరిధిలోని 1, 5వ వార్డులో తడి పొడి చెత్త వేరు చేయు విధానంపై ప్రజలకు అవగాహణ కల్పించారు. ఒకటవ వార్డులో డ్రైడే, ఫ్రైడే లో భాగంగా కుండలలో గాని, టైర్ లలో గాని, కుండీలలో గాని నీరు నిల్వ ఉంచరాదని, ఒకవేళ ఉన్న వెనువెంటనే మురికి నీటిని శుభ్రపరచాలని తెలిపారు. దీనితోపాటు 8వ వార్డు మురికి కాలువలు, 5వ, 6వ వార్డులలో వాటర్ లో క్లోరినేషన్ టెస్టులను నిర్వహించారు. మున్సిపల్ పట్టణంలో డోర్ టు డోర్ ట్యాప్ కనెక్షన్ ఉన్నాయా లేదా అని అడుగుతూ పూర్తి వివరాలను సేకరించారు. ఇందులో మున్సిపల్ ఎన్విరాన్మెంట్ ఆఫీసర్స్, శానిటైజర్ ఇన్స్పెక్టర్ మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు.

## మానసిక ఆరోగ్యానికి వన్ స్టాప్ వన్ సొల్యూషన్

**అమృత సంకల్ప్ క్లినిక్ ప్రారంభించిన కెటిఆర్**



**హైదరాబాద్,జూన్13(నిఘా న్యూస్):** మానసిక ఆరోగ్యానికి వన్ స్టాప్ వన్ సొల్యూషన్ సరైన మార్గమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ మాదాపూర్‌లో అమృత సంకల్ప్ పేరుతో ఏర్పాటు చేసిన క్లినిక్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మానసిక అనారోగ్యాన్ని కేవలం అనారోగ్య సమస్యగా మాత్రమే కాదని, వెల్‌నెస్ లెన్స్ ద్వారా కూడా చూడాలని అన్నారు. ఈ మార్పునకు నాయకత్వం వహించడానికి డాక్టర్ సురేంద్ర ముందుకు రావడం ప్రశంస నీయమని కొనియాడారు. దీర్ఘకాలిక భావోద్వేగ స్థితిస్థాపకతను పెంపొందించడంతో పాటు– మానసిక అనారోగ్యానికి చికిత్స చేసే క్లినిక్ సమగ్ర విధానాన్ని ఆయన ప్రశంసించారు. మీ క్లినిక్ పిల్లలు, పెద్దలు, వృద్ధులకు క్రమబద్ధమైన సంరక్షణను అందిస్తుందని పేర్కొన్నారు. దీంతో ఒత్తిడి, ఆందోళన, నిరాశ, సంబంధ సమస్యలు, ఓసీడీ, వ్యసనంతో పాటు– మరింత తీవ్రమైన పరిస్థితులతో సహా విస్తృతశ్రేణి సమస్యలను పరిష్కరిస్తుందని అన్నారు. మానసిక ఆరోగ్యం శారీరక ఆరోగ్యంతో పాటు– ముఖ్యమైనదని కేటీ–ఆర్ అన్నారు. ప్రస్తుతం ఉన్న జీవనశైలి వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు– మానసిక ఆరోగ్యం కూడా అత్యంత ముఖ్యమైనదిగా ప్రపంచవ్యాప్తంగా గుర్తించబడుతోంది. కేవలం శారీరక బాధలు మాత్రమే కాకుండా, మానసిక రుగ్మతలు, సమస్యల విషయంలో కూడా ప్రజలు అవసరమైన వైద్యుల సహాయాన్ని పొందాల్సిన అవసరం ఉంది.

ఇలాంటి సందర్భంలో ఈ రోజు ప్రారంభించిన ఈ తరహా సౌకర్యాలు అందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. అనేక మానసిక సమస్యలను తల్లిదండ్రులకు, స్నేహితులకు చెప్పుకునే పరిస్థితి లేకపోవడం వల్ల... మానసిక నిపుణులు, మానసిక వైద్యుల సహకారంతో స్వాంతన పొందే అవకాశం కలుగుతుంది. మానసిక సమస్యలకు చికిత్స తీసుకోవడం అనేది అవమానకరం కాదనే విషయాన్ని సమాజం అర్థం చేసుకోవాలి. దీనిపై ఉన్న నెగటివ్ అభిప్రాయం మారాల్సిన అవసరం ఉంది.' అని కేటీఆర్ అన్నారు. మానసిక సమస్యల కారణంగా చాలామంది ఆత్మహత్య లాంటి తీవ్రమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని.. ప్రాణం కోల్పోవడం కంటే మానసిక చికిత్స తీసుకోవడం ఎంతో సులభమనీ విషయం ప్రతి ఒక్కరూ గ్రహించాలని సూచించారు. అమృత సంకల్ప్ మానసిక శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడం, సమాజానికి తిరిగి ఇవ్వడం నా మార్గం అని డాక్టర్ సురేంద్ర అన్నారు. అమృత సంకల్ప్ అనేది కేవలం ఒక క్లినిక్ మాత్రమే కాదని, మానసిక ఆరోగ్యాన్ని ఎలా అర్థం చేసుకోవాలి, ఎలా పరిష్కరించాలి అనే దానిని పునర్నిర్మించడానికి ఇది ఒక ఉద్యమం అని తెలియజేశారు.



మాదిగ సామాజికవర్గానికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించిన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన వారిలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి తదితరులు హాజరైనారు.

– హైదరాబాద్, జూన్ 13 (నిఘా న్యూస్):

## ప్రభుత్వ భూమిని రక్షించేందుకు హద్దుర రాళ్లను పాతండి




**వలిగొండ, జూన్ 13(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన భూ భారతి కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కి అరూరు గ్రామం వేద శ్రీ వెంచర్ దగ్గర గల 409 సర్వే నంబర్ గుట్టలకు అనుకోని ఉన్న భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమిస్తున్నారని అట్టి భూమికి సర్వే చేయించి హద్దు రాళ్ళు నాటించగలరు. గుట్టకు అనుకోని ఉన్న మట్టిని కూడా తీసుకొని వెళ్లకుండా ఉండాలి అని తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. బద్దం రామకృష్ణ రెడ్డి కాలనీ పక్కన బోడ గుట్ట చుట్టూ కూడా హద్దు రాళ్ళు నాటించాలని వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఇట్టి అరూరు గ్రామంలో గుట్టలు, బొడ్లు, గొర్రెలు, మేకలు, పశువులు మేపుకుంటూ ఊరి ప్రజలు జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు.

## ఆసియా కప్ పోటీలకు ఎంపికైన ప్రవల్లిక



**సీతాఫల్మండి, జూన్ 13 (నిఘా న్యూస్):** సీతాఫల్మండికి చెందిన సాఫ్ట్ బాల్ క్రీడాకారిణి ప్రవల్లిక ఆసియా కప్ పోటీలకు ఎంపికైంది. చైనాలో నిర్వహించే ఈ పోటీలకు తెలంగాణా రాష్టం నుంచి భారతదేశం పక్షాన ఈ పోటీలకు ఆమె ఎంపికైంది. సీతాఫల్మండి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రవల్లికను సికింద్రాబాద్ శాసనసభ్యులు,పద్మారావు గౌడ్ ఘనంగా సత్కరించారు. గతంలో తెలంగాణా రాష్ట్రం పక్షాన 25 కు పైగా జాతీయ, అంతర్జాతీయ వేదికలపై సాఫ్ట్ బాల్ పోటీల్లో పాల్గొన్న ప్రవల్లిక వరుసగా మూడో సారి అంతర్జాతీయ స్థాయిలో ఎంపికై నట్లు పద్మారావు గౌడ్ అన్నారు. భవిషత్తులో మరింతగా రాణించి తెలంగాణా రాష్ట్ర ఖ్యాతిని ఇనుమడింప చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

## నిజాం గ్రౌండ్స్‌లో అప్రెంటిషిప్ మేళా




**హైదరాబాద్, జూన్ 13 (నిఘా న్యూస్):** ఐటిఐ ఉత్తీర్ణులైన 2025 అవుట్‌గోయింగ్ బ్యాచ్ విద్యార్థులు ఈనెల 16 సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు హైదరాబాద్‌లోని నిజాం గ్రౌండ్స్‌లోని పిజి కాలేజ్ ఆఫ్ లాలో నిర్వహించబడే ప్రధాన్ మంత్రి నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా, జాబ్ మేళాకు హాజరు కావాలని ఐటీఐ ప్రిన్సిపాల్ దామోదర్ కోరారు.

# కూలీ మహిళ పట్టా స్థలాన్ని అమ్ముకున్న కార్పొరేటర్

- హెూటల్‌లో కూలీగా పనిచేస్తున్న మహిళ ఆందోళన
- కబ్జాలకు పాల్పడుతున్న 13వ డివిజన్ కార్పొరేటర్

**వరంగల్, జూన్ 13 (నిఘా న్యూస్):** వరంగల్ తూర్పు దేశాయిపేట 13వ డివిజన్ ఎమ్ హెచ్ నగర్, ప్రాంతంలో 2007, సంవత్సరంలో308, సర్వేనెంబర్‌లో ప్రభుత్వం 60గజాల పట్టా పొందిన వ్యక్తి లవుశెట్టి సరళ, ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇల్లు, కట్టుకోలేని స్థితిలో తనకు కేటాయించిన స్థలంలో సిమెంట్ పోల్, రేకులతో ఇల్లు నిర్మించుకున్నారు. సరళ, కుటుంబం అనారోగ్య సమస్యలతో కొత్త వాడల్లో తన తల్లి ఇంటిలో తలదాచుకుంటూ హెూటల్లో రోజు కూలి పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు వర్షాల ఈదురు గాలితో తన నిర్మించుకున్న రేకుల ఇల్లు నేలమట్టమయింది. లవుశెట్టి సరళ కన్నీరు మున్నేరుతో గూడు చెదురుపాయే అనే బాధతో ఉండేది, డబ్బులు ఉన్నప్పుడు ఇల్లు నిర్మించు కుందామని కొన్ని రోజుల తర్వాత తన 60 గజాల స్థలంలో ఇల్లు పనులు మొదలు పెడదామని పరికరాలతో వచ్చిన వారికి చేదు అనుభవం ఆ స్థలాన్ని 13 వ, డివిజన్ కార్పొరేటర్ సురేష్ జోషి తన అనుచరులతో ఉప్పల రాజు, అను వ్యక్తికి మూడు లక్షల రూపాయలకు అమ్మినాడు ఈ విషయంపై సరళ సురేష్ జోషి ఆఫీస్



కు వెళ్లి ఇదేంటని అడిగిన లవుశెట్టి, సరళను నీకు స్థలం ఎక్కడ ఉన్నది అని భయభ్రాంతులకు, గురి చేస్తున్న కార్పొరేటర్, మా స్థలం మాకు ఇప్పించండి అని సురేష్ జోషి, కాళ్ల మీద పడి బ్రతిమిలాడిన కనికరం, చూపించని కార్పొరేటర్, మాకు న్యాయం చేయండి అంటూ 13వ డివిజన్ అధ్యక్షులు బోట్ల



ప్రసాద్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ విషయంపై మంత్రి సురేఖ, కొండ మురళిల, దృష్టికి తీసుకువెళ్లాలని కార్పొరేటర్ కబ్జాలపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరారు.

## కాలి నడకన మక్కాయాత్రకు వెళ్లిన జనాబ్ ఆబిద్

### ఘనంగా సత్కరించిన బిఆర్ఎస్ పట్టణ మైనారిటీ విభాగం

**ఇల్లందు, జూన్ 13 (నిఘా న్యూస్):** ఇస్లాం మత స్థాపకుడు మహమ్మద్ ప్రవక్త జన్మించిన ముస్లింల పవిత్ర స్థలం మక్కాకు ఇల్లందు పట్టణం నుండి కాలినడకన వెళ్లి క్షేమంగా తిరిగి వచ్చిన జనాబ్ ఆబిద్ ను శుక్రవారం ఇల్లందు భారత రాష్ట్ర సమితి ఇల్లందు పట్టణ ముస్లిం మైనార్టీ వారు, ఉమ్మడి ఖమ్మం జిల్లా భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపకులు, మాజీ జిల్లా అధ్యక్షులు దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో జనాబ్ ఆబిద్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా అధ్యక్షులు దిండిగాల రాజేందర్ మాట్లాడుతూ మక్కా యాత్రను ఇస్లాంలో చాలా పవిత్రమైన యాత్రగా భావిస్తారని, ముస్లింలలో ప్రతి ఒక్కరు తమ జీవిత కాలంలో ఒక్కసారి అయినా మక్కా కు వెళ్లి హజ్ యాత్రను పూర్తి చేయాలని భావిస్తారని అన్నారు. ఈ యాత్రకు ఇస్లాంలో చాలా ప్రాముఖ్యత ఉందని కొనియాడారు.ముస్లిం నగరాల్లో అత్యంత పవిత్రమైన, ఇస్లామత స్థాపకుడు మహమ్మద్ ప్రవక్త జన్మించిన స్థలం మక్కా యాత్రకు ఇల్లందు నుండి కాలి నడకన చేరుకోవడం అనేది ఆధ్యాత్మిక విషయమని అన్నారు. ఎంతో భక్తి శ్రద్ధలతో ఉంటేనే అత్యంత కఠోరమైన ఈ దీక్షను పూర్తి చేయగలరని దాదాపు మక్కా యాత్ర కోసం 7,500 కిలోమీటర్లతో పాటు మూడు దేశాలను చుట్టి మహమ్మద్ ప్రవక్త జన్మస్థలమైన మక్కాకు చేరుకోవడం అనేది చాలా గొప్ప విషయమని



అభినందించారు. అల్లాహ్ అనుగ్రహంతో వారిని వారి కుటుంబాలను సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు సిలివేరి సత్యనారాయణ, 11వార్డు మాజీ కౌన్సిలర్ జె కె శ్రీను, ఎస్ రంగనాథ్, ఇల్లందు మండల అధ్యక్షుడు శీలం రమేష్, చోటి మియా, ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, మహమ్మద్ అబ్దుల్ జబ్బార్,గిన్నారపు రాజేష్, సాతల హరికృష్ణ,ఎస్.కె చాంద్ పాషా, సన రాజేష్,మాజీ కోషన్స్ సభ్యులు గాజి, మసూద్ రబ్, ఇల్లందు మండల యువజన నాయకులు భూక్యా సురేష్, నీలం రాజశేఖర్, లలిత్ కుమార్ పాసి,ఎస్.కె ఇమ్రాన్, ఇంతియాజ్, పరికపెల్లి రవి, సయ్యద్ బాబా, మీర్జా బేగ్,సర్వేష్, కమురుద్దీన్,ఇమ్రాన్,బాబా, జావిద్, కాజా పాల్గొన్నారు.

## రోడ్డును ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపట్టిన నేత

### పిర్యాదు చేసినా పట్టించుకోని మున్సిపల్ అధికారులు

**శామీర్‌పేట, జూన్ 13 (నిఘా న్యూస్):** మూడుచింతలపల్లి మున్సిపల్ పరిధిలో ఉద్దెమర్రి గ్రామంలో సర్వే నెంబర్ 394 లో ప్రజా రహదారి మూడచింతలపల్లి ప్రధాన రహదారి నుండి గ్రామంలోకి వెళ్లి ప్రధాన ప్రజా రహదారినీ ఉద్దెమర్రి గ్రామానికి చెందిన విష్ణు వర్ధన్ గౌడ్ 30ఫీట్ రోడ్డులో 15ఫిట్ రోడ్డు ఆక్రమించి అక్రమ నిర్మాణం చేపట్టాడనీ మాందాల రవి జిల్లా కలెక్టర్ కు గత నెలలో ఫిర్యాదు చేశారని వివరించారు. ఈ సందర్భంగా మండల రవి నిఘా ప్రతినిధితో మాట్లాడుతూ



రోడ్డుకు పక్కన 30 చదరపు గజాల భూమి మాత్రమే కలిగి ఉంటాడు, కానీ ఈ వ్యక్తి మరొక 30 గజాల రహదారిని ఆక్రమించి 15 పీట్ల రోడ్డును ఆక్రమించి అక్రమంగా నాలుగు అంతస్థుల భవనాన్ని, రోడ్డును ఆక్రమించి అక్రమంగా ఇంటిని నిర్మించిన విష్ణు గౌడ్ పై ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ విషయంపై మున్సిపల్ కార్యదర్శి మోహన్ సింగ్ కి ఎన్ని సార్లు పిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోకపోగా అక్రమ నిర్మాణం చేస్తున్న వ్యక్తికే సహకరించడం, మా మాటను చెవిన పెట్టకపోవడం బాధాకరంగా ఉందన్నారు. ఇలాంటి ఆక్రమణ దారుల అండ దండలతో మున్సిపల్ కార్యదర్శి మోహన్ సింగ్ అక్రమ వసూళ్లకు పాల్పడుతూ పేద ప్రజలను పీడస్తున్నాడన్న విషయాన్ని నిఘా ప్రతినిధితో గోడు వెల్ల బోసుకున్నారు. ఇలాంటి అవినీతి అధికారి పైన అలాగే అక్రమ నిర్మాణం పైన తగు చర్యలు తీసుకొని గ్రామ ప్రధాన రహదారిని కాపాడి సౌకర్యాన్ని కల్పించగలరని మందాల రవి కోరారు.

## కోడలిపై గొడ్డలితో దాడి చేసిన మామ

### భూ వివాదాలే ప్రధాన కారణమా..?

**జగిత్యాల, జూలై 13 (నిఘా న్యూస్):** భూవివాదంలో కోడలు కొరకరాని కొయ్యగా మారిందనే నెపంతో మామ విచక్షణ రహితంగా కోడలిపై గొడ్డలితో దాడి చేసిన సంఘటన జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం గుంజపాడుగు గ్రామ శివారులో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి అగ్గిమల్ల గ్రామనికి చెందిన సట్ట రాజయ్యకు నాలుగురు కుమారులు(సట్ట మల్లయ్య, సట్ట భూమన్న, సట్ట నారాయణ, సట్ట శ్రీనివాస్) కాగా అన్నదమ్ములలో సట్ట నారాయణ మూడో కుమారుడు. మిగిలిన



ముగ్గురు మృతి చెందడంతో భూమికి వారసులు లేకపోగా మల్లయ్య కుమారుడు సత్తయ్య కోడలు లత భూమికి వారసులుగా ఉంటారని గ్రహించిన నారాయణ కొడుకు దుబాయ్ కు జీవనోపాధికై వలస వెళ్లడంతో అదును చూసి కోడలుపై దాడికి దిగినట్లు స్థానికులు తెలిపారు. ఇప్పటికే ఇల్లు, భూమి కోర్టు తగాదాలతో గత 5సంవత్సరాలనుండి కోర్టులో ఉండగా, సట్ట నారాయణ అదును చూసి తన ట్రాక్టర్ తో పొలాన్ని చదును చేసే క్రమానికి పూనుకున్నాడు. సంఘటన స్థలంలో ట్రాక్టర్ తో చదును చేస్తుండగా కోడలు సట్ట లత వచ్చి ఇదేంటని ప్రశ్నించగా గొడ్డలితో విచక్షణా రహితంగా దాడి చేశాడు. కాగా తీవ్ర గాయాలైన కోడల్ని స్థానికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.



## యువ సెయిలర్లకు బహుమతులు

### గురుకుల పాఠశాలల కార్యదర్శి బి.సైదులు, జాయింట్ సెక్రటరీ జి.తిరుపతి

**హైదరాబాద్, జూన్ 13 (నిఘా న్యూస్):** ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా 16వ మాన్‌సూన్ రెగట్టాలో ఐదో రోజు శుక్రవారం పోటీలు నిలిచిపోయాయి. దీంతో ప్రస్తుతం లీడర్ బోర్డులో అగ్రస్థానంలో ఉన్న సెయిలర్లు తమ స్థానాలను నిలుపుకునే అవకాశం ఉంది. 12 రేసుల సిరీస్‌లో ఇంకా నాలుగు రేసులు మిగిలున్నాయి. వాతావరణంలో మెరుగు పడకపోతే ప్రస్తుత పోడియం స్థానాల్లో ఉన్నవారే విజేతలుగా నిలిచే అవకాశం ఉంది. ఇది అగ్రశ్రేణి క్రీడాకారులకు ఆనందాన్ని కలిగిస్తుండగా, వెనుకబడిన వారు నిరాశ చెందారు. వాతావరణం అనుకూలించక పోతే శనివారం సాయంత్రం జరిగే ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ హాజరు కానున్నారు. యువ సెయిలర్లకు ప్రోత్సాహం కాగా, నాన్-ర్యాంకింగ్ విభాగాలలో యువ సెయిలర్లకు ప్రోత్సాహంగా బహుమతి ప్రదానోత్సవాన్ని నిర్వహించారు. ఆసియా క్రీడల ప్రతిభ అన్వేషణలో భాగంగా గత రెండు నెలలుగా యాచ్ క్లబ్‌లో శిక్షణ పొందుతున్న తెలంగాణలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన యువ సెయిలర్లకు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల కార్యదర్శి బి.సైదులు, జాయింట్ సెక్రటరీ జి.తిరుపతి బహుమతులు అందజేశారు.

## యోగా ప్రతి ఒక్కరి జీవన విధానం కావాలి

### మండల వైద్య ఆరోగ్య అధికారి డా. మేఘన



**వికారాబాద్, జూన్ 13 (నిఘా న్యూస్):** యోగా అనేది ప్రతి ఒక్కరి జీవన విధానం కావాలని మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మేఘన వెల్లడించారు. ధారూర్ మండల పరిధిలోని నాగసముద్రం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో కోట్పల్లి మండల వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ మేఘన ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు యోగా ఆసనాలను అనుసరించి అభ్యాసం కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 9వ తేదీ నుండి ప్రజలకు యోగ అభ్యాసం కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ జూన్ నెల 21వ తేదీ వరకు కొనసాగుతుందని వివరించారు. యోగ ఆసనాలు వేయడంతో శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.యోగ ఆసనాలను అనుసరించి ఆశా డే రోజున ఆశా కార్యకర్తలకు అభ్యాసం కల్పించడం జరిగిందని, ఆశా కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాలకు పర్యటించి ప్రజలకు యోగ ఆసనాలు వేయడం వలన కలిగే ఆరోగ్య లాభాలను వివరంగా అవగాహన కల్పించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎం. ఎల్. హెచ్. పి శివాని, ఎం. ఎల్ . హెచ్. పిఎం.వనజ, ఆరోగ్య కార్యకర్త అనసూయ, ల్యాబ్ టెక్నీషియన్ ప్రీతం పాల్గొన్నారు.

# చట్టపరమైన సమస్యల తగ్గింపుపై వర్క్ షాప్

- చట్టపరమైన సమస్యలను పరిష్కరించడంలో సాంకేతికత పాత్ర
- నల్సార్ యూనివర్సిటీ ముగింపు సదస్సులో తెలంగాణ గవర్నర్

**శామీర్‌పేట, జూన్ 13 (నిఘా న్యూస్):** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్, నల్సార్ న్యాయ విశ్వ విద్యాలయ సహకారంతో హైదరాబాద్‌లోని శామీర్‌పేటలోని నల్సార్ క్యాంపస్‌లో పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ల (పిఎస్‌సిలు)లో చట్టపరమైన సమస్యలు తగ్గింపుపై రెండు రోజుల జాతీయ వర్క్‌షాప్‌ను విజయవంతంగా నిర్వహించింది. వర్క్‌షాప్ రెండవ రోజు ఇతి వృత్తాలపై ఆలోచింపజేసే ప్యానెల్ చర్చలు జరిగాయి. సెషన్‌లు ప్రముఖ ప్యానలిస్ట్‌ల ఉనికితో సుసంపన్నం చేయబడ్డాయి. వీరితో సహా శివశంకరప్ప ఎస్.సాహుకర్, చైర్‌పర్సన్, కర్ణాటక పిఎస్‌సి సంతోష్ గోపాల్ అజ్మీరా, జాయింట్ సెక్రటరీ, యుపిఎస్‌సి సూర్య ప్రకాష్ బి.ఎస్.ఫెలో ప్రోగ్రామ్ డైరెక్టర్, దక్ష్, బెంగళూరు, డా.ఉదయ్‌సింహ ఎస్.రౌరానే, గోవా పిఎస్‌సి ఛైర్మెన్ విశ్వం జిందాల్, సిఈ ఓ, వెబ్నియాయ్ తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ చైర్ పర్సన్ డాక్టర్ జస్టిస్ దేవరాజు నాగార్జున హస్ముఖ్ పటేల్, చైర్‌పర్సన్, గుజరాత్ పి ఎస్ సి. చర్చల సందర్భంగా, టిజిపిఎస్‌సి ఛైర్మన్ పిఎస్‌సిలకు సంబంధించిన కేసు చట్టాలు తీర్పుల కేంద్రీకృత డిజిటల్ రిపోజిటరీని సృష్టించడం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. అన్ని రాష్ట్ర పి ఎస్ సి లకు అందుబాటులో ఉన్న ఈ రిపోజిటరీ, చట్టపరమైన పూర్వాపరాలను సబ్జెక్టుల వారీగా ప్రస్తావించడానికి, వ్యాజ్యాలను బాగా అర్థం చేసుకోవడానికి నిర్వహించడానికి సహాయపడుతుంది. కమిషన్లలో ముఖ్యమైన తీర్పులు చట్టపరమైన నవీకరణలను క్రమం తప్పకుండా ప్రచురించడానికి పంపిణీ చేయడానికి పిఎస్‌సిల కోసం ఒక ప్రత్యేక లీగల్ జర్నల్‌ను ప్రారంభించాలని కూడా ఆయన ప్రతిపాదించారు.

చట్టపరమైన పనులలో సాంకేతికతను ఏకీకృతం చేయడం, అల్ బ్లాక్ చైన్ ద్వారా సామర్థ్యాన్ని పెంపొందించడం, ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి యంత్రాంగాలు వ్యాజ్యంపై సోషల్ మీడియా ప్రభావం వంటి ఇతర ప్రముఖ అంశాలు చర్చించబడ్డాయి. చైర్‌పర్సన్‌లు సంస్థాగత ఉత్తమ పద్ధతులను పంచుకున్నారు, సాధారణ సవాళ్లపై సహకరించారు. పిఎస్‌సి లలో భవిష్యత్తు చట్టపరమైన పద్ధతులకు మార్గనిర్దేశం చేయడానికి ఒక వ్యూహాత్మక చట్రాన్ని సమిష్టిగా కోర్టు కేసుల తగ్గింపు కోసం పది అంశాలను రూపొందించారు. తన ప్రసంగంలో, రాష్ట్ర పి ఎస్ సి ల చైర్‌పర్సన్‌ల మధ్య సకాలంలో సంభాషణను ఏర్పాటు చేయడానికి చొరవ తీసుకున్నందుకు టి జిపిఎస్సి ని గవర్నర్ ప్రశంసించారు.

అన్ని పబ్లిక్ సర్వీస్ కమిషన్లు రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన అవసరాన్ని, ప్రజా సేవ కోసం అత్యంత ప్రతిభావంతులైన అభ్యర్థులను ఎంపిక చేసే బాధ్యతలో స్థిరంగా ఉండాలని ఆయన నొక్కి చెప్పారు. వ్యూహాత్మక ఉపశమన చర్యలను అమలు చేస్తున్నప్పుడు సానుభూతి మానవ కేంద్రీకృత పాలన ప్రాముఖ్యతను ఆయన హైలైట్ చేశారు. తద్వారా నియామక ప్రక్రియలలో న్యాయంగా సామర్థ్యాన్ని నిర్ధారిస్తారు.



Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com